WWW.KALAMNIGHA.COM

# కలం నిఘా

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ ఆదివారం 8 జూన్ 2025 సంపుటి: 15, సంచిక: 63, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## రాష్ట్రంలో గాడి తప్పిన పాలన

రాష్ట్రపతి, ప్రధానికి ఫిర్యాదు చేస్తాం: సజ్జల



2



2

చేప మందు

## ప్రసాదం పంపిణీ



# నేడు మంత్రివర్గ విస్తరణ

**మంత్రివర్గంలో కొత్తగా చెన్నూరు ఎమ్మెల్యే వివేక్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి అవకాశం**

**రాజ్ భవన్‌లో ముగ్గురు మంత్రుల ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు**

హైదరాబాద్,జూన్ 7(నిఘా న్యూస్)

తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై కొనసాగుతున్న ఊహాగానాలకు తెర పడింది. ఎట్టకేలకు మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆదివారం తెలంగాణ కేబినెట్ విస్తరణ జరుగనుందని సమాచారం. మంత్రివర్గంలో కొత్తగా మాల సామాజికవర్గం నుంచి చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, మాదిగ సామాజికవర్గం నుంచి మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ముదిరాజ్ సామాజికవర్గం నుంచి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి అవకాశం దక్కింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఇప్పటి వరకు 12 మంది కేబినెట్‌లో మంత్రులుగా ఉన్నారు. మరో ఆరు స్థానాలను భర్తీ చేయాల్సి ఉంది. అయితే ఏడాదిన్నరకు పైగా కేబినెట్ విస్తరణ జరగలేదు. దీంతో కాంగ్రెస్ పార్టీలో ఆశావాహుల సంఖ్య పెరిగింది. తమకు అవకాశం ఇవ్వాలంటూ అధిష్టానం చుట్టూ నేతలు తిరుగుతున్న పరిస్థితి. ఇటీవల మీనాక్షి నటరాజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్‌గా

..మిగతా 2లో

# కమీషన్ల కోసమే బనకచర్ల

## ప్రాజెక్టుతో రైతులకు ఎలాంటి మేలు జరగదు



**ప్రాజెక్టు వెనుక ఎన్‌డీఏ సర్కారు కుట్ర**

**పెండింగ్ ప్రాజెక్టులను వదిలేసి బనకచర్లపైనే దృష్టి ఎందుకు**

**సీపీఐ జాతీయ కార్యదర్శి, నారాయణ**

**పెండింగ్‌లో ఉన్న రాయలసీమ ఎత్తిపోతల, గాలేరు-నగరి, హంద్రీ-నీవాకు అనుసంధాన కాలువ, పోతిరెడ్డిపాడు లాంటి ప్రాజెక్టులను పూర్తి చేయండి**

హైదరాబాద్, జూన్ 7 (నిఘా న్యూస్)

ఆంధ్రప్రదేశ్‌లో రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధికి ప్రాధాన్యమివ్వకుండా, పెండింగ్‌లో ఉన్న అనేక కీలక ప్రాజెక్టులను పట్టించుకోకుండా అవసరం లేని బనకచర్ల ప్రాజెక్టును ముందుకు తెచ్చేందుకు సీఎం చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని సీపీఐ జాతీయ కార్యదర్శి కే నారాయణ మండిపడ్డారు. బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదన వెనుక ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం కుట్రలు దాగి ఉన్నాయని ఆయన తీవ్ర ఆరోపణ చేశారు. గురువారం ఆయన తిరుపతి బైరాగిపట్టెడలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ బనకచర్ల ప్రాజెక్టుకు గురించి ఎన్‌డీఏ కూటమి తన ఎన్నికల హామీల్లో గానీ, మ్యానిఫెస్టోలో గానీ ఎక్కడా ప్రస్తావించలేదని గుర్తుచేశారు. ఏపీలో పెండింగ్‌లో ఉన్న రాయలసీమ ఎత్తిపోతల పథకం, గాలేరు-నగరి, హంద్రీ-నీవాకు అనుసంధాన కాలువ, పోతిరెడ్డిపాడు లాంటి కీలక ప్రాజెక్టులను విస్మరించి బనకచర్ల ప్రాజెక్టుపై దృష్టి సారించడం వెనుక ఉన్న మర్మం ఏమిటని ప్రశ్నించారు. బనకచర్ల ప్రాజెక్టుతో రైతులకు ఎలాంటి మేలు జరగదని ఆయన పేర్కొంటూ కేవలం కాంట్రాక్టర్లు, కార్పొరేట్ సంస్థల కమీషన్ల కోసమే ప్రాజెక్టును ముందుకు తెస్తున్నారని ఆరోపించారు.

### ప్రజా వ్యతిరేకత తథ్యం

బనకచర్ల ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను కావేరీ బేసిన్‌కు తరలించేందుకు ప్రయత్నిస్తున్న కూటమి ప్రభుత్వం తెలంగాణతోపాటు ఏపీలోని కృష్ణా, గుంటూరు జిల్లాల ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కోక తప్పదని నారాయణ హెచ్చరించారు. ఇప్పటికైనా బనకచర్ల ప్రాజెక్టుపై పునరాలోచన చేయాలని, ఏపీలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తిచేయాలని డిమాండ్ చేశారు.




కాళేశ్వరం నీళ్లతో రైతుల

## కన్నీళ్లు తుడిచిన కేసీఆర్

**విచారణ కమిషన్ ముందు హాజరై నిజాలు వెల్లడిస్తాను**

**రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ విష ప్రచారం**

**వాస్తవాలు-దుష్ప్రచారాలపై హరీష్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్**

హైదరాబాద్ జూన్ 7(నిఘా న్యూస్)

రాజకీయ లబ్ధి కోసమే కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లు కుంగితే మొత్తం కాళేశ్వర ప్రాజెక్టు కూలినట్లు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీళ్లిచ్చి కన్నీళ్లు తుడిచిన కేసీఆర్‌పై అభాండాలు వేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి తెలంగాణ గొంతు పిసికే ప్రయత్నం చేస్తున్నాయని చెప్పారు. కాళేశ్వరంపై ప్రజలకు వాస్తవాలు తెలియాలని, తాము చెప్పే విషయాలు నూటికి నూరుపాళ్లు నిజమన్నారు. 'కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారాలు-వాస్తవాలు' అనే పేరుతో తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'కాళేశ్వరం అంటే 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్‌స్టేషన్లు, 21 పంప్‌హౌస్‌లు, 203 కి.మీ సొరంగాలు,

..మిగతా 2లో

అధిష్టానం అనుమతిస్తేనే...

## టీడీపీలో చేరికలు

**పార్టీలో చేర్చుకునే ముందు క్లీన్ చిట్ ఉండాలన్న చంద్రబాబు**

మంగళగిరి జూన్ 7 (నిఘా న్యూస్)

తెలుగుదేశం పార్టీలో చేరాలనుకునేవారికి షరతులు వర్తిస్తాయంటోంది టీడీపీ. ఈ మేరకు అధిష్టానం ఆదేశాలు జారీ చేసింది. 'తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం ఇతర పార్టీల నాయకులను టీడీపీలోకి జాయిన్ చేసుకునేముందు తప్పని సరిగా వారి గురించి కేంద్ర కార్యాలయానికి తెలియజేయాలి. వారి గురించి పూర్తిగా కేంద్ర కార్యాలయం విచారణ చేసిన తర్వాత పార్టీ అనుమతితో వారిని

..మిగతా 2లో

ఎవరేం చేస్తున్నారో...

## అంతా తెలుసు



**ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఎంపీలు, ఎమ్మెల్యేల పని తీరుపై సర్వేలు**

**తప్పు చేసిన వారిని దూరం పెట్టడం ఖాయం**

**ఈనెల 12న ర్యాలీలు, విజయోత్సవాలు**

**పార్టీ నేతలతో చంద్రబాబు టెలి కాన్ఫరెన్స్**

అమరావతి జూన్ 7 (నిఘా న్యూస్)

కూటమిపై ఎన్నో ఆశలతో ప్రజలు గెలిపించారని ఎమ్మెల్యేలు అందరూ అందుకు అనుగుణంగా నడుచుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కోరారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారనే విషయాన్ని ఎమ్మెల్యేలు గుర్తు

..మిగతా 2లో



2

బనకచర్లపై కేంద్రం

## నిర్ణయం తీసుకోలేదు

**ఏపీ ప్రభుత్వం కేంద్రానికి డీపీఆర్ ఇచ్చింది**

**సీఎం రేవంత్ కూడా జలవనరుల శాఖను కలవాలి**

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు**



## కాళేశ్వరంపై ఈటల అబద్దాలు

**సుమోటోగా కమిషన్ ముందు హాజరవుతాను**

**ఈటల హరీష్ రావు అబద్ధాలను కమిషన్‌కు వివరిస్తాను**

**మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వివరణ**

2

## అమరావతి వేశ్యల రాజధాని అంటూ నిందలు



**ఇలాంటి వ్యాఖ్యల ప్రసారం చేసిన పత్రికపై చర్యలు తీసుకోవాలి**

**ఆందోళనకు దిగిన అమరావతి మహిళలు**

2

# ఎవరేం చేస్తున్నారో... అంతా తెలుసు

మొదటి పేజీ తరువాయి...

పెట్టుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. వన్ ట్కెం ఎమ్మెల్యేలుగా మిగిలిపోవద్దని, పనితీరు మెరుగు పరుచుకోవాలని ఆదేశించారు. ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై నమ్మకాన్నిపెంచే విధంగా ఎమ్మెల్యేలు వ్యవహరించాలని కోరారు. శనివారం తెలుగుదేశం కార్యకర్తలు, నేతలు, ఎమ్మెల్యేలతో అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో సీఎం చంద్రబాబు టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాద్కెనా సందర్భంగా జూన్ 12వ తేదీన అమరావతిలో 2 వేల మందితో ఓ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో ఏడాది పాలనపై 12న నియోజకవర్గాల్లో విజయోత్సవ ర్యాలీలు చేయాలని నిర్ణయించారు. అదే రోజున సాయంత్రం ఎన్డీయే పక్షాలు, అధికార యంత్రాంగంతో సమీక్ష నిర్వహించనున్నారు. వచ్చే నాలుగేళ్లలో చేపట్టే కార్యక్రమాలపై ఇక్కడ చర్చించనున్నారు.ఆ తర్వాత కూడా ఏపీ వ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమం చేపట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎన్డీఏ ప్రభుత్వం ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించాలని సూచించారు. ఎమ్మెల్యేలు ఎవరెవరు ఏం చేస్తున్నారనే సమాచారం తన దగ్గర ఉందని తెలిపారు. పార్టీ కార్యకర్తలు, నేతలు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చే నాటికి ఏపీలో ఉన్న పరిస్థితులు కూడా ప్రజలకు తెలియజేయాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. 2024 జూన్‌కి ముందు రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉందని గుర్తుచేశారు. తాను నాలుగోసారి సీఎం అయ్యానని, కానీ ఇలాంటి పరిస్థితి ఎప్పుడు చూడలేదని వెల్లడిరచారు. అయినా ఏపీ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. సంక్షేమం, అభివృద్ధిని కొనసాగిస్తున్నామని తెలిపారు. మనం రాష్ట్ర సంక్షేమం కోసం యజ్ఞం చేస్తుంటే రాక్షసులు కొంతమంది భగ్నం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి వారిని కంట్రోల్ చేయాల్సిన అవసరం ఉందని చెప్పుకొచ్చారు. ఏపీలో గతంలో గంజాయి విచ్చలవిడిగా లభ్యం అయ్యేదని, ఇప్పుడు కంట్రోల్ చేస్తున్నామని అన్నారు. శాంతి భద్రతలు, గంజాయి, రౌడీయిజాన్ని నిర్దాక్షిణ్యంగా అణచి వేస్తామని, ఎవరిని ఉపేక్షించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. మహానాడు ఈసారి బాగా జరిగిందని చెప్పారు. వచ్చే నెల నాటికి అన్ని కమిటీ-లు, రాష్ట్ర కమిటీ-లను నియామకం పూర్తి చేస్తామని తెలిపారు. యోగా డేను జయప్రదం చేయాలని కోరారు. కార్యకర్తలు యోగా చేయడం వల్ల ఆరోగ్యం మెరుగవుతుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రాభివృద్ధిలో ఏడాది కాలంలో స్పష్టమైన మార్పు చూపించినట్లు- సీఎం చంద్రబాబు తెలిపారు. అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. పార్టీలో ప్రతి ఒక్కరి పనితీరుపై సర్వేలు చేయిస్తున్నాం. బాగా పనిచేసిన వారికి ప్రోత్సాహం ఉంటుంది. పార్టీ, ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే ఎవరిన్కెనా వదులుకుంటాం. మొదటిసారి గెలిచిన ఎమ్మెల్యేలు మరింత బాధ్యతగా పనిచేయాలి. ప్రజలు, కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉండాలి. వన్‌ట్కెమ్ ఎమ్మెల్యేలుగా మిగిలి పోకూడదనేది నా ఆలోచన. గత ప్రభుత్వంలో రాష్ట్రమంతా నిరాశ, నిస్పృహ, చీకటి అలముకుంది. భయంకర పరిస్థితులను రాష్ట్ర ప్రజలు చూశారు. రాష్ట్రం పేరు వింటేనే దగ్గరకు వచ్చే పరిస్థితి లేకుండా చేశారు. అసమర్థ పాలనతో ఏపీని ఆర్థికంగా పాతాళానికి తొక్కేశారు. మనం తీసుకునే నిర్ణయాలతోనే మంచి ఫలితాలు వస్తున్నాయి. గత ప్రభుత్వాన్ని భరించలేకే ప్రజలు ఏకపక్షంగా మనల్ని గెలిపించారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఎంపీలు, ఎమ్మెల్యేల పనితీరుపై సర్వేలు, నివేదికలు ఉంటాయి. మంచి చేస్తే అభినందిస్తా. తప్పు చేస్తే దూరం పెడతా. త్వరలోనే ఒక్కో ఎమ్మెల్యేతో ముఖాముఖి భేటీలు నిర్వహిస్తా. ఎవరు ఎంత అడ్డుపడినా రాష్ట్ర పునర్నిర్మాణ యజ్ఞం ఆగదు. ఈ నెల 12 లేదా 14 లోపే తల్లికి వందనం నగదు తల్లులకు అందిస్తాం చంద్రబాబు తెలిపారు.




## అమరావతి వేశ్యల రాజధాని అంటూ నిందలు

అమరావతి జూన్ 7 (నిఘా న్యూస్)

తుళ్లూరులో రాజధాని రైతులు, మహిళలు ఆందోళనకు దిగారు. సాక్షి ఛానల్‌లో వైసీపీ నేతలు పని గట్టుకుని అమరావతిపై విష ప్రచారం చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. విష ప్రచారంపై కార్యాచరణ కోసం శనివారం రైతులు, మహిళలు సమావేశమయ్యారు. అమరావతి దేవతల రాజధాని కాదు అది వేశ్యల రాజధాని అంటూ సాక్షి ఛానల్‌లో జర్నలిస్ట్ కృష్ణంరాజు నోరు పారేసుకున్నారు. ఇటువంటి చర్చ పెట్టినందుకు కొమ్మినేని శ్రీనివాసరావుపై.. అటువంటి వ్యాఖ్యలు ప్రసారం చేసినందుకు సాక్షి యాజమాన్యం మీద చట్టపరంగా కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని రైతులు, మహిళలు డిమాండ్ చేస్తున్నారు. మరావతి రైతులు, మహిళలపై విషం చిమ్ముతారా అంటూ ఫైర్ అయ్యారు. సెక్స్ వర్కర్లు, వేశ్యలు అని నీచంగా మాట్లాడతారా అంటూ మండిపడ్డారు. 'మీరంతా వచ్చి ఇక్కడ నీచమైన పనులు చేసి వెళ్లారా. మీ ఇళ్లల్లో ఆడవాళ్లు లేరా.. మిమ్మలను చెప్పుతో కొట్టాలి. మమ్మల్ని వేశ్యలు అంటారా, ఎయిడ్స్ కేంద్రాలు ఉన్నాయని అంటారా. గత ఐదేళ్లల్లో జగన్ చేసిన పాపాలకు 270 మంది రైతులు చనిపోయారు. ఆడవాళ్లను గౌరవించలేని వాడు అసలు మగాడే కాదు. భారతీ రెడ్డి మీ ఆయన్ను అదుపులో పెట్టుకో నిన్ను తిట్టినప్పుడు మేమంతా తప్పు అని చెప్పాం. ఇప్పుడు మీ సాక్షిలో మమ్మల్ని తిట్టిస్తావా. ఈ కార్యక్రమంపై భారతీ రెడ్డి మాకు క్షమాపణ చెప్పాలి. మాధ్యమాల్లో నుంచి ఆ వీడియోను తొలగించాలి. 24 గంటల్లో క్షమాపణ చెప్పకపోతే సాక్షి కార్యాలయాలను ముట్టడిస్తాం. ఇందులో భాగంగా తుళ్లూరు ఉద్యమ శిబిరం నుంచి పోలీస్‌స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఆపై పోలీస్‌స్టేషన్‌లో కృష్ణంరాజు, సాక్షిపై ఫిర్యాదు చేశారు. రాజధాని ప్రాంత మహిళలను అవమానించిన వారిపై కఠిన చర్య లు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం రాజధాని మహిళలు మాట్లాడుతూ అ కృష్ణం రాజు అనే వాడిని అరెస్టు%జూ% చేయాలి. లేదంటే వాడి ఇంటికి వెళ్లి చెప్పులతో కొడతాం. అమరావతి దేవతల రాజధాని కాదా. అసలు కృష్ణం రాజు అనే వాడు జర్నలిస్టా. నీ ఇంట్లో ఆడవాళ్లే నిన్ను చెప్పుతో కొట్టినా తప్పులేదు. సాక్షి డిబేట్‌లో ఇంత దారుణ వ్యాఖ్యలు చేస్తే భారతీ రెడ్డి స్పందించరా. నీవు మహిళగా ఈ ఘటనపై క్షమాపణ చెప్పాలి. నీ భర్తకు ఎలాగు సిగ్గు లేదు. నువ్వు అయినా మహిళగా స్పందించు. పోలీసులు కృష్ణంరాజుపై, కొమ్మినేనిపై చర్యలు తీసుకోవాలి. లేదంటే మళ్ళీ అమరావతి నుంచి మరో ఉద్యమం మొదలవుతుంది. జగన్ నీచ రాజకీయాలు మానుకో... లేదంటే నువ్వు, నీ భార్య రోడ్ల మీద తిరగలేరు' అంటూ రాజధాని మహిళలు వార్నింగ్ ఇచ్చారు.

## అధిష్టానం అనుమతిస్తేనే... టిడిపిలో చేరికలు

మొదటి పేజీ తరువాయి...

పార్టీలోకి ఆహ్వానించాల్సి ఉంటుంది. ఈ విషయాన్ని తెలుగుదేశం పార్టీలో వివిధ హొదాలలో ఉన్నటువంటి నాయకులు అందరూ గమనించగలరు అంటూ మంగళగిరి కేంద్ర కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.ఇటీవల టీడీపీలో పరిణామాలను గమనించిన అధిష్టానం ఈ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఇతర పార్టీల నుంచి ఎవరినైనా టీడీపీలో చేర్చుకోవాలంటే, ఖచ్చితంగా కేంద్రకార్యాలయానికి సమాచారం ఇవ్వాలని తేల్చి చెప్పారు. అక్కడి నుంచి అనుమతి వచ్చిన తర్వాతే టీడీపీలోకి చేరికలు ఉంటాయని క్లారిటీ ఇచ్చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్సార్‌సీపీ నుంచి పలువురు నేతలు టీడీపీలో చేరారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు నేతలు అధికార పార్టీలోకి వచ్చేశారు. అయితే వీరిలో కొందరు కోవర్టులు ఉన్నారని చంద్రబాబు స్వయంగా కడప మహానాడు వేదికగా కామెంట్ చేశారు. కడప వేదికగా జరిగిన మహానాడులో కూడా చంద్రబాబు పార్డీలో కేడర్‌కు ప్రాధాన్యం ఉంటుందని చెప్పారు. పార్టీ కోసం కష్టపడిన వారికి గుర్తింపు ఇస్తామన్నారు. కోవర్టుల్ని పార్టీలోకి పంపాలనుకుంటే ఆటలు సాగవని, వలస పక్షులు వస్తాయ్, పోతాయ్ అన్నారు. కోవర్టుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. నిజమైన కార్యకర్త పార్టీలో శాశ్వతంగా ఉంటారన్నారు. చంద్రబాబు మహానాడులో పార్టీలోకి కొందరు కోవర్టులు వస్తున్నారని ముందే సంకేతాలు ఇచ్చారు. కోవర్టులు పార్టీలోకి వస్తున్నారనే అనుమానాలతో ముందుగానే అలర్ట్ అయ్యారు.ఈ క్రమంలో తాజాగా ఈ ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో వైఎస్సార్‌సీపీ నుంచి టీడీపీలోకి వచ్చిన నేతలతో పాత కేడర్‌కు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మొదటి నుంచి జెండాలు మోసినవారిని కాదని కొత్తగా వైఎస్సార్‌సీపీ నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యం ఇస్తున్నారని అధిష్టానానికి ఫిర్యాదులు అందాయి. అలాగే నియోజకవర్గాల స్థాయిలో గ్రూప్ వార్ కూడా పెరిగే అవకాశం ఉందని భావించారు. ఇటీవల జరిగిన పరిణామాలను గమనించి టీడీపీ అధిష్టానం పార్టీలో చేరికలపై క్లారిటీ ఇచ్చింది. తమకు తెలియకుండా ఎవరినీ పార్టీలోకి తీసుకోవడానికి వీల్లేదని చెప్పకనే చెప్పింది. స్వయంగా అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశించారని, ఇకపై ఎవరిని పడితే వారిని పార్టీలోకి తీసుకోవడానికి అనుమతి లేదని చెప్పేసింది.

## రాష్ట్రంలో గాడి తప్పిన పాలన

### రాష్ట్రపతి, ప్రధానికి ఫిర్యాదు చేస్తాం : సజ్జల

అమరావతి జూన్ 7 (నిఘా న్యూస్)

ఏపీలో వ్యవస్థలు గాడి తప్పాయి. రాష్ట్రంలో జరుగుతోన్న క్రైమ్, ప్రస్తుత పరిస్థితినిప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దృష్టికి తీసుకెళ్తాం అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. పోలీసుల వేధింపులు భరించలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతున్న లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులను గుంటూరు రమేష్ హాస్పిటల్‌లో వైసీపీ నేతలతో కలిసి పరామర్శించిన సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చంద్రబాబు నాయకత్వంలో కూటమి ఏర్పాట్కై ఏడాది అయ్యింది. ఎన్నికలకుముందు మా పాలన డిఫరెంట్ గా ఉంటుందన్నారు. ఇప్పుడు రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారు. పోలీసు వ్యవస్థను ప్రైవేటు- ఆర్మీలా తయారు చేసి ప్రత్యర్థులపై దాడులు చేస్తున్నారు.. తప్పుడు కేసులు పెడుతున్నారు.. రోజూ పది తప్పుడు కేసులు పెడుతున్నారంటూ విమర్శించారు. అరాచక శక్తులు, గూండాలు చేసే పనులు వీళ్లు చేస్తున్నారు. రాష్ట్రంలో ఆర్గన్కెజ్డ్ గా క్కైర చేస్తున్నారు. క్రిమినల్ గ్యాంగ్‌కు యూనిఫారం వేసినట్లుంది ఈ వ్యవహారం అంటూ సంచలన ఆరోపణలు చేశారు సజ్జల రామకృష్ణారెడ్డి.ఇక, లక్ష్మీనారాయణ ఏ పార్టీ అన్నది కాదు. కులాన్ని తీసుకొచ్చారు. ఏంమని ప్రశ్నించారు. ఫ్రెండ్లీ పోలీస్ మరిచి యాభ్కె ఏళ్లక్రితం ఎమర్జెన్సీకి తీసుకెళ్తున్నారని విమర్శించారు. రక్షించాల్సిన వారే అరాచక శక్తి అయితే ఎవరు ఏం చెయ్యగలరని ఆవేదన వ్యక్తం చేశారు.. శాతవసహన కాలేజీని అర్ధరాత్రి కూలగొట్టాల్సిన అవసరం ఏంటి. దీని వెనుక టీ-డీపీ నేత ఉన్నారన్న ఆయన.. సంఘవిద్రోహక శక్తుల మాదిరిగా ప్రవర్తిస్తున్నారు. నిజాయితీ ఉన్న పోలీసులు లూప్ ల్కెన్ లో ఉన్నారు. వ్యవస్థ గాడి తప్పింది. అయినా, ఒక్కరిపై చర్యలు లేవు.. పోలీసులే పంచాయతి చేస్తారు. శిక్షలు కూడా వాళ్లే వేస్తారు అంటూ మండిపడ్డారు. మరణ వాంగ్మూలం కంటే ఏది ఎక్కువ కాదు. లక్ష్మీనారాయణ స్వయంగా పోలీసుల వేధింపుల గురించి చెప్పారు. కృష్ణవేణి, సుధారాణిలను వేధించారు. ఆర్గన్కెజ్డ్ అరాచకానికి చట్టాన్ని కాపాడే పోలీసులను అడ్డం పెట్టుకున్నారు. ఇంత కన్నా దిగజారేది లేదు అంటూ ఫైర్ అయ్యారు సజ్జల. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ లు పరిస్థితి గమనించాలి. అదుపు తప్పుతున్న వ్యవస్థలు రేపు మరింత డేంజర్ అవుతాయని హెచ్చరించారు. లక్ష్మీనారాయణ ఘటపై జ్యుడీషియల్ విచారణ జరిపించాలి.. తప్పులకు పాల్పడుతున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. తప్పుడు కేసులు, వేధింపులపై కోర్టులు, మానవ హక్కుల సంఘం దృష్టికి తీసుకెళ్తాం అన్నారు.. ఇక, ప్రధాని మోడీ, రాష్ట్రపతి దృష్టికి రాష్ట్రంలో జరుగుతున్న ఘటనలు తీసుకెళ్తాం అని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.

## బనకచర్లపై కేంద్రం నిర్ణయం తీసుకోలేదు

హైదరాబాద్ జూన్ 7(నిఘా న్యూస్)

బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బనకచర్ల మీద కేంద్రం నిర్ణయం తీసుకోలేదని తేల్చి చెప్పారు. గోదావరి జలాల పంపిణీ మేరకు తెలంగాణకు అన్యాయం జరగవద్దని, ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని కోరుతున్నాను. ఎందుకు బనకచర్ల ప్రాజెక్టును నిలిపి వేయాలనే దానిపై పూర్తి వివరాలతో జల వనరుల శాఖను కలవాలని కోరారు. బనకచర్ల ప్రాజెక్టు వలన తెలంగాణకి ఏ విధంగా నష్టం జరుగుతోందో డీటెయిల్డ్ గా లేఖ రాయాలని తెలంగాణ ప్రభుత్వానికి సూచనలు చేశారు. అయితే, గత వారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రానికి డీపీఆర్ ఇచ్చిందని అన్నారు. కేంద్రం ఇంకా ఆ రిపోర్ట్ పరిశీలించలేదు. బనకచర్ల ప్రాజెక్ట్ రిపోర్ట్ చదవలేదు. అధ్యయనం చేసిన తరువాత నిర్ణయం తీసుకుంటుంది. కేంద్ర ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరిస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు ఎలిజిబిలిటీ-వచ్చింది అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. త్వరలో అధ్యక్షుడి ఎన్నిక ఉంటుంది. నేను మరోసారి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉండను.. సేవ్ తెలంగాణ నినాదంతో బీజేపీ ముందుకు వెళుంది. తెలంగాణలో అధికారమే లక్ష్యంగా ముందుకెళ్తాం అన్నారు. బీజేపీ నేతగా ఈటల రాజేందర్ ను కాళేశ్వరం కమిషన్ ముందుకు వెళ్లలేదు. గత ఆర్థిక మంత్రిగా ఈటల విచారణకు వెళ్లారు. బీజేపీ స్టాండ్ చెప్పాలని కమిషన్ అడగలేదు.ఆర్థిక మంత్రిగా ఏం జరిగిందో ఈటల కమిషన్ ముందు వివరించారు. ఇక, తుమ్మల నాగేశ్వర్ రావు ఆల్ పార్టీ మంత్రి బీఆర్ఎస్, టీడీపీ, కాంగ్రెస్ పార్టీలలో మంత్రిగా పని చేశారని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. దేశంలో గత 11 ఏళ్లుగా సుపరిపాలన సాగుతోందని, అందుకే యావత్ ప్రపంచం భారత్ వైపు చూస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ప్రధాని మోదీ చేపట్టిన కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా వివరించాలని, వ్యతిరేక ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని భాజపా శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణకు కేంద్రం అన్ని రంగాల్లో నిధులిచ్చిందని తెలిపారు.ఉగ్రవాదుల చేతుల్లో వందలమంది చనిపోతే గతంలో కాంగ్రెస్ స్పందించలేదు. ఉగ్రవాదులు పర్యాటకులను చంపితే 'ఆపరేషన్ సిందూర్' పేరుతో దాడులు చేశాం. తెలంగాణ రాష్ట్రాన్ని రక్షించే పార్టీ భాజపా. కాంగ్రెస్, భారాసలు ప్రజలకిచ్చిన హామీలను మరిచిపోయాయని కిషన్ రెడ్డి విమర్శించారు.

## నేడు మంత్రివర్గ విస్తరణ

మొదటి పేజీ తరువాయి...

నియమితుల్కెన తర్వాత ఆశావాహులంతా కూడా ఆమె కలిసి మంత్రి పదవి కోసం వినతులు చేశారు. కొత్తగా ఎన్నికైన నేతలు, సీనియర్ నేతలు తమకు అవకాశం కల్పించాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ పెద్దలను కలుస్తున్నారు. ఈ క్రమంలో మంత్రి వర్గ విస్తరణపై కాంగ్రెస్ హైకమాండ్ సంకేతాలు ఇచ్చింది. ఈ క్రమంలో నేడు మంత్రి వర్గ విస్తరణ ఉండే అవకాశాలు కన్పిస్తున్నాయి. దీనిపై రాజ్‌భవన్ నుంచి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. మంత్రివర్గ విస్తరణకు సంబంధించి ఏర్పాట్లు చేయాల్సిందిగా రాజ్‌భవన్ వర్గాలను సీఎం కోరినట్లు తెలుస్తోంది. మంత్రి వర్గంలో చోటు దక్కించుకునేందుకు అనేక మంది పోటీపడుతున్నారు. ఎస్సీ సామాజిక వర్గం నేతలు, రెడ్డి సామాజిక వర్గం నేతలు మంత్రి వర్గంలో స్థానం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.

### కాళేశ్వరం నీళ్లతో రైతుల

## కన్నీళ్లు తుడిచిన కేసీఆర్

మొదటి పేజీ తరువాయి...

1,531 కి.మీ గ్రావిటీ- కాలువలు, 98 కి.మీ ప్రెజర్ మెయిన్స్, 141 టీ-ఎంసీల స్టోరేజీ కెపాసిటీ, 530 మీటర్ల ఎత్తుకు నీటి ఎత్తిపోతలు. తమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లికి నీరు ఎత్తిపోసేలా మొదట రూపకల్పన చేశారు. తమ్మిడిహట్టి వద్ద నీళ్లు తక్కువ ఉంటాయని ప్రాజెక్టును మేడిగడ్డకు మార్చాం. మేడిగడ్డ బ్యారేజీని 7 బ్లాకులుగా 85 పియర్లుగా నిర్మించారు. కాళేశ్వరం లేకుండా పంటలు పండాయని కాంగ్రెస్ చెబుతోంది. ఈ ప్రాజెక్టు వల్లనే యాసంగిలోనూ పంటలు పండాయి. ఈ ప్రాజెక్టుకు మూడు వనరుల ద్వారా నీటి లభ్యత ఉంది. ఆ నీటితో వేలాది చెరువులు నింపొచ్చు. మేడిగడ్డ నుంచి మల్లన్న సాగర్ వరకు నిర్మించినవన్నీ వాడకంలోనే ఉన్నాయి. కాళేశ్వరం కింద కాలువ ద్వారానే 90 వేల ఎకరాలకు నీరు అందించొచ్చని అన్నారు. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణకు గోదావరి జలాల్లో 940 టీఎంసీలు కేటాయించారు. తెలంగాణ గోదావరి జలాలను ఏనాడూ 400 టీఎంసీలకు మించి వాడుకోలేదు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగేళ్లలో అనుమతులు కూడా సాధించలేదు. ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభించకుండానే కాలువల తవ్వకం పనులు చేపట్టారు. 2007లో ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు వ్యయాన్ని రూ.17 వేల కోట్లుగా చెప్పారు. ప్రాజెక్టు ప్రారంభించకముందే 2011నాటికి అంచనా వ్యయాన్ని రూ.40 వేల కోట్లకు పెంచారు. ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు ద్వారా కేవలం 11 టీఎంసీల నీటి మాత్రమే నిల్వ చేసే అవకాశం ఉండేది. కానీ, కేసీఆర్ ముందుచూపుతో కాళేశ్వరం ద్వారా 141 టీ-ఎంసీల నీరు నిల్వ ఉండేలా 16 రిజర్వాయర్ల నిర్మాణం జరిగింది. మేడిగడ్డ, అన్నరం, సుందిళ్ల, మేడారం, మల్కపేట, అనంతగిరి, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్, బస్వాపూర్, గంధమల్ల, కొండం చెరువు, భూంపల్లి, మోతె, ధర్మారావుపేట, కాటేవాడి, ముద్దోజివాడి, తిమ్మక్కపల్లి రిజర్వాయర్లలో 141 నీటి నిల్వ సామర్థం ఉంది. ఒక్క మల్లన్న సాగర్ లోనే 50 టీఎంసీల నీటి నిల్వ ఉంటు-ంది. ఎస్సారెస్పీకి నీళ్లు రానప్పుడు, కడెం నిండకుండా ఎల్లంపల్లికి కూడా నీళ్లు రానపుడు, మేడిగడ్డలో నీళ్లుంటాయి. ఎక్కడా నీళ్లు లేనపుడు కూడా నీళ్లు లభ్యమయ్యే పాయింట్ మేడిగడ్డ. వర్షాలు బాగా కురిసినపుడు ఎస్సారెస్పీ నుంచి మిడ్ మానేరుకు నీళ్లు తెచ్చుకున్నట్లు వివరించారు. మిడ్ మానేర్ లో పంప్ చేసి నుంచి అన్నపూర్ణ, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్ వరకు నీళ్లు తెచ్చుకున్నం. కాళేశ్వరంలో అంతర్భాగమైన వీటి అంతటా లక్షల ఎకరాల్లో పంటలు పండినయి. కాళేశ్వరం ప్రాజెక్టులో కట్టిన మోటార్లతోనే అన్నపూర్ణకు నీళ్లొచ్చినయి. అన్నపూర్ణలో పెట్టిన మోటార్లతో రంగనాయక సాగర్‌కు నీళ్లొచ్చినయి. రంగనాయక సాగర్ మోటార్లతో మిడ్ మానేర్‌కు నీళ్లొచ్చినయి. మిడ్ మానేర్ మోటార్లతో మల్లన్నసాగర్‌కు, అక్కడి మోటార్లతో కొండ పోచమ్మ సాగర్‌కు నీళ్లొచ్చినయి. ఇదంతా కాళేశ్వరంలో భాగంగానే వ్యవస్థ అంతా పనిచేయడం వల్లనే లక్షల ఎకరాల్లో పంట పండిరది. కాళేశ్వరం కింద ఒక్క ఎకరా పారలేదు అంటడు సీఎం రేవంత్ రెడ్డి. ఇక ఉత్తమ్ కుమార్ రెడ్డి అయితే, 50 వేల ఎకరాలు మాత్రమే సాగయింది అంటడు. ఇంకో కాంగ్రెస్ నాయకుడేమో లక్ష ఎకరాలే పారింది అంటడు. ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు, ఒక్కో నాయకుడు ఒక్కో లెక్క చెబుతడు. కాళేశ్వరం నీళ్లతో ఇప్పటి వరకు నేరుగా 98,570 ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరందింది. కాళేశ్వరం ప్రాజెక్టు కాల్వల ద్వారా నింపిన 456 మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల ద్వారా 39,146 ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరందింది. కాళేశ్వరం ప్రాజెక్టు నీటితో ఎస్సారెస్పీ స్టేజీ 1, ఎస్సారెస్పీ స్టేజీ 2, నిజాంసాగర్ నీటితో నింపిన 2143 మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల ద్వారా 1 లక్షా 67 వేల కొత్త ఆయకట్టు-సాగయింది. ఎస్సారెస్పీ స్టేజీ 1, ఎస్సారెస్పీ స్టేజీ 2, నిజాంసాగర్ ప్రాజెక్టులకు కాళేశ్వరం నీరందించి 17 లక్షల 8 వేల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించడం జరిగింది. కాళేశ్వరం నీళ్లు కూడెల్లి వాగు, హల్దీ వాగుల ద్వారా 66 చెక్ డ్యాములతో మరో 20 వేల 576 ఎకరాలకు సాగునీరందిందని హరీశ్‌రావు అన్నారు.

### కాళేశ్వరంపై

## ఈటల అబద్ధాలు

### సుమోటోగా కమిషన్ ముందు హాజరవుతాను

### ఈటల హరీష్ రావు అబద్ధాలను కమిషన్ కు వివరిస్తాను

### మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వివరణ

హైదరాబాద్ జూన్ 7(నిఘా న్యూస్)

కాళేశ్వరం వివాదంలోకి తనను కావాలని లాగుతున్నారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ మంత్రి ఈటల అబద్ధాలు చెప్పారన్నారు. సబ్ కమిటీకి, కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధం లేదని, మేడిగడ్డ ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చిన తర్వాత కమిషన్ వేశారని చెప్పారు. కాళేశ్వరం విషయంలో మాజీ మంత్రి ఈటల చేసిన ప్రకటన పూర్తిగా అవాస్తవమని చెప్పారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ కమిషన్ ముందు ఈటల అబద్ధాలు చెప్పాల్సిన అవసరమేంటి ఈటల ఆనాలోచితంగా వాంగ్మూలం ఇచ్చారా అలాంటి పరిస్థితులు వచ్చాయా తప్పుడు ప్రకటనలతో ఎక్కువ రోజులు మభ్య పెట్టలేరు. కాళేశ్వరంపై సబ్ కమిటీ ఎప్పుడూ నివేదిక ఇవ్వలేదు. వివరాలన్నీ కమిషన్ దృష్టికి తీసుకెళ్తాను. నేను సుమోటోగా కమిషన్ ముందుకు వెళ్తాను. ప్రాణహితపై మాత్రమే స్టేటస్ రిపోర్టు ఇచ్చాం. పెండిరగ్ ప్రాజెక్టులపై మాత్రమే తెలంగాణ ప్రభుత్వం కమిషన్ వేసిందని తుమ్మల స్పష్టం చేశారు.ఈటల రాజేందర్ చేసిన ప్రకటన అవాస్తవమని కమిషన్ ముందు అబద్దాలు చెప్పాల్సిన అవసరం ఏంటని. ప్రశ్నించారు. ఈటల తన వాంగ్మూలాన్ని అనాలోచితంగా ఇచ్చారా లేక ఇవ్వాల్సిన పరిస్థితులు వచ్చాయా అని అడిగారు. తప్పుడు ప్రకటనలతో ఎక్కువ రోజులు మభ్యపెట్టలేరని పేర్కొన్నారు. తాను సుమోటోగా కాళేశ్వరం కమిషన్ ముందుకు వెళ్తానని మంత్రి తెలిపారు. కాళేశ్వరంపై సబ్‌కమిటీ ఎప్పుడూ నివేదిక ఇవ్వలేదని.. అందుకు సంబంధించిన వివరాలన్నీ కమిషన్ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ప్రాణహితపై మాత్రమే స్టేటస్ రిపోర్టు ఇచ్చామని, పెండింగ్ ప్రాజెక్టులపై మాత్రమే కమిషన్ వేశారని పేర్కొన్నారు. కమిషన్ అడిగిన ప్రశ్నలకు ఈటల పొంతనలేని సమాధానం ఇచ్చారని, ఆయన చెప్పిన సబ్ కమిటీ కాళేశ్వరం కోసం వేసింది కాదన్నారు. కాళేశ్వరంకు శాంక్షన్ ఇచ్చిన తర్వాత పెండిరగ్ ప్రాజెక్టుల కోసం వేసిన సబ్ కమిటీ అదని తుమ్మల క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. ప్రాణహిత, దేవాదుల, కాంతలపల్లి, తుపాకుల గూడెం పనుల కోసం సబ్ కమిటీ వేశారని మంత్రి తుమ్మల అప్పటి బీఆర్ఎస్ పాలనా సమయంలో జరిగిన విషయాల్ని గుర్తు చేసుకున్నారు. ఆ సబ్ కమిటీ కాళేశ్వరం బ్యారేజీలపై ఎలాంటి నివేదిక ఇవ్వలేదని, కాళేశ్వరం నిర్మాణానికి సబ్ కమిటీ ఆమోదం తెలిపిందనడం అబద్ధమని మంత్రి చెప్పారు. కాళేశ్వరం కేబినెట్ ఆమోదం పొందలేదని మంత్రి తుమ్మల తేల్చిచెప్పారు.

### చేప మందు

## ప్రసాదం పంపిణీ

హైదరాబాద్ జూన్ 7 (నిఘా న్యూస్)

ఉబ్బసం, ఆస్త్మా సమస్యల నుంచి పరిష్కారం లభిస్తుందనే నమ్మకంతో రోగులు స్వీకరించే బత్తిని చేపమందు ప్రసాదం పంపిణీకి ఏర్పాట్లు పూర్తయ్యాయి. దేశంలోని పలు ప్రాంతాల నుంచి బత్తిన సోదరుల చేపమందు కోసం హైదరాబాద్ నగరానికి వస్తుంటారు. ఏటా మృగశిర కార్తె సందర్భంగా చేపమందు పంపిణీని బత్తిని కుటుంబం నిర్వహిస్తుంది.

## బోడుప్పల్ లో ఘనంగా బక్రీద్ వేడుకలు



**బోడుపల్ జూన్ 7 (నిఘా న్యూస్)**
త్యాగానికి, విశ్వాసానికి, మానవతా విలువలకు, మత, సామాజిక ఐక్యతను పెంపొందించే బక్రీద్ పండుగను మేడ్చల్ మాల్కాజ్గిరి జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. నగరంలోని ప్రఖ్యాత కుతుబ్షాహీ అలంగీర్ మస్జీద్ నందు ముస్లింలు ప్రత్యేక ఈద్ అల్ అధా ప్రార్ధనలు నిర్వహించారు. ఖుర్బానీ అంటే బలిదానం ఇవ్వడం, త్యాగం అనే అర్థాలున్నాయని ముస్లీం పెద్దలు అన్నారు. ఖుర్బానీ ఇవ్వడానికి హజరత్ ఇబ్రహీం అనే ప్రవక్త త్యాగమే కారణమని చెప్పారు. బక్రీద్ రోజున మాంసాన్ని మూడు భాగాలుగా చేసి ఒక భాగం పేదలకు, రెండో భాగం బంధువులకు, మరో భాగం తన కుటుంబం కోసం వినియోగించడం ఆనవాయితీ అని ముస్లీం సోదరులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మొహమ్మద్ తాజుద్దీన్, మహబూబ్ అలీ, ఖాదర్, హమీద్, పాషా,షఫీ, ఉరూజ్, ఫిరోజ్,అబ్బాస్, నిజాం, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ శిల్పారామం లో కూచిపూడి నృత్య ప్రదర్శనలు



**ఉప్పల్ జూన్ 7 (నిఘా న్యూస్)**
ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం ఉషణ స్కూల్ అఫ్ డాన్స్ నాట్యాచారిని కుమారి యశస్వినీ శ్రీ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో భాగంగా శబ్ద వందనం, మహా మహాగణపతిమ్, జతిస్వరం, జయ జయ రామ నాథ, లింగాష్టకం, వినరో భాగ్యము, పలుకే బంగారమాయెనా, ఏహి ముదం, అంశాలు భవ్య తూలికా, యశస్వినీ, ప్రణీక, సువర్చలా, శ్రీరామ్ సాహితి, స్వాతిశ్రీ, సర్వాణి, కార్తీక శర్మ, సాయి అక్షిత, లక్ష్మి ప్రియా, దీప నరేష్, చాతుర్య శ్రీ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. నట్టువాంగం కుమారి యశస్వినీ శ్రీ, మృదంగం వీరాస్వామి, గాత్రం సంజన, వయోలిన్ ధనుంజయ రావు సహకరించారు.

## అమర్ జ్యువలరీ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమాం




**మేడిపల్లి జూన్ 7 (నిఘా న్యూస్)**
పిఎంసి పరిధిలోని 15వ డివిజన్ లో అమర్ జ్యువలరీ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ మేయర్ అమర్ సింగ్, మాజీ కార్పొరేటర్ సుభాష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి రవీందర్, బుచ్చి యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పరమేష్, జలంధర్ రెడ్డి, ప్రశాంత్, సుధాకర్, దంతూరి వెంకటేష్, సుమిత్ పాల్ రెడ్డి, శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## త్యాగాలకు ప్రతీక బక్రీద్ పండగ



**ఇల్లందు జూన్ 7 (నిఘా న్యూస్)**
ముస్లిం సోదరులకు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగానికి గుర్తుగా జరుపుకునేదే బక్రీద్ పండుగఅని ప్రవక్త ఇబ్రహీం త్యాగాన్ని అల్లాహ్ గుర్తించిన రోజు ఇది అని అన్నారు. ఉన్నంతలో తోటి వారికి సహాయం చెయ్యాలని శాంతి,సహనం, కరుణతో పాటు ప్రేమ,అభిమానాలు కలిగి ఉండాలనేది అల్లాహ్ ఇచ్చిన సందేశం అని అన్నారు. ఈ పర్వదిన రోజున అల్లాహ్ ఆశీస్సులు తో ఆనందంగా ముస్లిం సోదరులు బక్రీద్ జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, యువకులు, ఏక్త హౌస్ టీం సభ్యులు ఉన్నారు.

### రామేశ్వరంబండలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

# యువత అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్‌చెరు జూన్ 7 (నిఘా న్యూస్)**
రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కంకణబద్దులు కావాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు మండలం రామేశ్వరంబండ గ్రామ పరిధిలోని వీకర్ సెక్షన్ కాలనీలో గ్రామ మాజీ సర్పంచ్ అంతిరెడ్డి సొంత నిధులతో ఏర్పాటు చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని శుక్రవారం ఎమ్మెల్యే జిఎంఆర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన జీవితాన్ని బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి గొప్ప నాయకుడు డాక్టర్ అంబేద్కర్ అని తెలిపారు. కార్మికులకు కనీస వేతనాలు, సమాన హక్కులు, పరిపాలన వికేంద్రీకరణ, చిన్న రాష్ట్రాలు, పరిపాలనలో మహిళలకు 50 శాతం



రిజర్వేషన్లు, తదితర మహోన్నత నిర్ణయాలు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారానే తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఆయన స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించాలన్న లక్ష్యంతో నియోజకవర్గ వ్యాప్తంగా ఆయన విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. యువత అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, గ్రామ మాజీ సర్పంచ్ ధరణి అంతి రెడ్డి, సీనియర్ నాయకులు బండి శంకర్, వెంకట్ రెడ్డి, ఆంజనేయులు, నగేష్, శంకర్, సురేష్, ఇబ్రహీం, అర్జున్, కిరణ్, రమేష్, దానయ్య, నవీన్, సర్దార్, సాయిలు, రాములు, లోకేష్, దశరథ్, యాదమ్మ, నగేష్, పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన బక్రీద్ ప్రార్థనలు

### జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ



**జవహర్ నగర్ జూన్ 7 (నిఘా న్యూస్)**
మేడ్చల్ జిల్లా , కాప్రా మండలం, జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో గల అన్ని ఈద్గాలలో బక్రీద్ ఈదుల్ జుహ ప్రార్థనలు ప్రశాంతంగా ముగిశాయని జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షుడు మహ్మద్ పాషామియా, కార్యదర్శి టి.కాలేషా శనివారం వెల్లడించారు. వెంకటేశ్వర కాలనీ లో గల పాత ఈద్గాలో షేక్ అహ్మద్, వికలాంగుల కాలనీ నయా ఈద్గాలో సయ్యద్ ముబషీర్ అలియాస్ అబ్బు, ఎం.డి. మునవర్, సయ్యద్, మౌలానా, అక్తర్, మోఇనుద్దీన్, అంబేద్కర్ నగర్ ఈద్గాలో ఎం. డి. ఉమర్ షరీఫ్, నూరుద్దీన్ అలియా అక్రమ్, మల్కారం ఈద్గాలో ఎం.డి. షాబుద్దీన్ అలియాస్ అబ్బు, ఫరానగర్ ఈద్గాలో ఎం.డి. కరం ఖాన్, అరుంధతి నగర్ ఈద్గాలో షేక్. సుల్తాన్, వైయస్ఆర్ నగర్ డంపింగ్ యార్డ్ ఈద్గాలో ఎండి జావిద్ ఆధ్వర్యంలో బక్రీద్ ప్రార్ధనలు ఘనంగా నిర్వహించారని పేర్కొన్నారు. ఆయుఆరోగ్యాలతో జీవించేలా కరుణించాలని అల్లాహుత అల్లాను ప్రార్థించడం జరిగిందని అన్నారు.

అదేవిధంగా జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ కోరిన వెంటనే అన్ని రకాల భద్రత చర్యలు చేపట్టి, ప్రశాంతంగా ప్రార్థనలు జరిగేలా చూసిన పోలీసు అధికారులకు, పోలీసులకు ఈసందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఎం.డి. పాషామియా, టీ. కాలేషతో పాటు కమిటీ సభ్యులు షేక్. హబీబ్, ఎం.డి. షఫీ, హకీమ్ ఖాన్ సాబ్, ఎం.డి. వహీద్ , సోహెల్, మోహిత్, మౌలానా అఫ్జల్ ఇస్మాయిల్ మస్తాన్ తదితరులు మతం కంటే గుణం గొప్పదని, ప్రేమ, పరమత సహనం, గౌరవ భావం గలిగి, సఖ్యతతో కలిసి మెలిసి మెలిగేలా అల్లా దీవెనలు ప్రతి ఒక్కరికి ఉండాలని ప్రార్థించారు.

# అంబర్ పేట ఈద్గాలో ముస్లింల బక్రీద్ ప్రార్థనలు



**అంబర్ పేట జూన్ 7(నిఘా న్యూస్)**
బక్రీద్ పండుగ సందర్భంగా అంబర్ పేట మున్సిపల్ గ్రౌండ్ లోని ఈద్గా లో శనివారం ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ఈద్గాకు తరలివచ్చిన ముస్లింలు సామూహిక ప్రార్థనలల్లో పాల్గొన్నారు. ప్రార్థన అనంతరం ఒకరికొకరు పండగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో అంబర్ పేట మాజీ కార్పొరేటర్ ఫారుకుద్దిన్,ఎంఐఎం నాయకులు సమీముల్లా, సయ్యద్ రహీముద్దీన్, మోసిన్, మహమ్మద్ హష్మీ, అఖిల్ బాబా, తాహెర్, అహ్మద్ ఖాన్, అబ్దుల్ ఖదీర్, మహమ్మద్ సమద్, అఫ్రోజ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్

### రెండు లక్షల రూపాయల ఎల్ఓసి అందజేత

**పటాన్‌చెరు జూన్ 7 (నిఘా న్యూస్)**
ఆపద కాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఆపన్న హస్తం అందిస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ జయలక్ష్మి నగర్ కాలనీకి చెందిన కె. పున్నయ్యగత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ నేపథ్యంలో మెరుగైన వైద్య కోసం స్థానిక ఎమ్మెల్యే ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు వైద్యం కోసం మంజూరైన రెండు లక్షల రూపాయల విలువైన ఎల్ఓసి అనుమతి పత్రాన్ని ఎంఎల్ఏ జిఎంఆర్ పున్నయ్య కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు. పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా పాలన అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జగన్, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేని కలసిన ముస్లిం మత పెద్దలు

### ఇల్లందులో ఘనంగా బక్రీద్ వేడుకలు



**ఇల్లందు జూన్ 7 (నిఘా న్యూస్)**
బక్రీద్ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్యను కలసిన ముస్లింలకు ఎమ్మెల్యే బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముస్లిం మత పెద్దలు ఎమ్మెల్యేను శాలవతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లిం సోదర సోదరీమణులందరు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే పర్వదినం బక్రీద్ అని అన్నారు. మహమ్మద్ ప్రవక్త అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో ముత్తవల్లి అయిన హబీబ్, ముస్లిం యువకులు,ఏక్త హౌస్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణం మానవాళి ఆరోగ్యానికి రక్షణ కవచం



**ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంతోష్ బాబు**

**హైదరాబాద్ జూన్ 7 (నిఘా న్యూస్)**
మొక్కలను నాటి, నాటిన మొక్కల సంరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంతోష్ బాబు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం మొదలవుతుంది. కావున మొక్కలు నాటడం వలన నాటిన మొక్కలు త్వరితగతిన పెరగడానికి ఆస్కారం ఉంటుందని వివరించారు. మొక్కల సంరక్షణ అందరి కర్తవ్యంగా భావించాలని కోరారు. మానవుడు ఆరోగ్యంగా జీవించాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, గ్రామాలలో, కాలనీలలో మొక్కలను విరివిగా పెంచాలని ఆశించారు. మనం నాటిన మొక్కలు వృక్షాలుగా మారి మానవాళి కందరికీ ప్రాణ వాయువును అందిస్తాయనే విషయాన్ని విస్మరించకూడదని సూచించారు. వాతావరణ కాలుష్య నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. నగరంలోని హైదరాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి కింగ్ కోటి ఆవరణలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంతోష్ బాబు మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఆర్. ఎం. ఓ డాక్టర్ సాధన, ఆసుపత్రి డాక్టర్లు, వైద్య సిబ్బంది ఉన్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్ పర్వదినం



**పటాన్‌చెరు జూన్ 7 (నిఘా న్యూస్)**
త్యాగానికి చిహ్నామైన బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరీ సోదరీమణులందరికీ పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. బక్రీద్ పర్వదినం పురస్కరించుకొని తన నివాసంలో ఏర్పాటుచేసి కార్యక్రమంలో ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లింలు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగలలో ఈ బక్రీద్ పండుగ ఒకటని అన్నారు. ఈ పండుగ త్యాగానికి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బక్రీద్ పండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.



## పెబ్బేరులో ఘనంగా బక్రీద్ వేడుకలు



**పెబ్బేరు జూన్ 7 (నిఘా న్యూస్)**
పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో శనివారం ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. సాంప్రదాయ కొత్త బట్టలు ధరించి జామే మసీదు చేరుకొని అక్కడి నుంచి భారీ ర్యాలీగా బయలుదేరి మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మౌలానా ఇబ్రహీం పండుగ సందేశాన్ని వినిపించారు. మత సామరస్యాలు వెల్లి విరియాలని అల్లాను ప్రార్థించారు. ప్రార్థనలు ముగిశాక ఒకరికొకరు ఆలింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. కాంగ్రెస్ నాయకులు పాల్గొని ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. కొందరు ముస్లింలు ఇళ్లలో మేకలను కుర్బానీ ఇచ్చారు. కుర్బానీ ఇచ్చిన మాంసాన్ని పేద ప్రజలకు పంచి పెట్టారు. ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా స్థానిక ఎస్సై యుగంధర్ రెడ్డి ప్రత్యేక చర్యలు చేపట్టారు.

## పేదింటి పెళ్లికి నగదు సాయం



**రాజేంద్రనగర్ జూన్ 7(నిఘా న్యూస్)**
వట్టినాగుల పల్లి గ్రామంలో పేదల పెళ్లిళ్లకు ఆర్థికంగా ఆదుకుంటూ అండగా నిలుస్తున్నారు. ఆ గ్రామ మాజీ ఎంపిటిసి,గొల్ల నగేష్ యాదవ్ కుటుంబ సభ్యులు. ఈ కోవలోనే అదే గ్రామానికి చెందిన బుడల పెంటయ్య కూతురు వివాహానికి రూ. 50,వేలుఆర్థిక సాహాయం అందించారు.

## లోకేశ్వరంలో ఘనంగా బక్రీద్ వేడుకలు



**లోకేశ్వరం జూన్ 7 (నిఘా న్యూస్)**
మండల కేంద్రమైన లోకేశ్వరంతో పాటు ఆయా గ్రామాల్లో బక్రీద్ పండగ వేడుకలు ముస్లింలు ఘనంగా నిర్వహించారు. భక్తికి, త్యాగానికి,సహనానికి,ప్రతీక, బక్రీద్ పండుగ దైవ ప్రవక్త ఇబ్రహీం మహెూన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ముస్లింలు బక్రీద్ పండుగను జరుపుకుంటారు. స్థానిక దర్గా వద్ద అల్లాహు ఆశీస్సులు తీసుకోవడానికి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం నిరుపేదలకు దానధర్మాలు చేయడం బక్రీద్ పండుగ విశిష్టత పేదల పట్ల జాలి దయ కలిగి ఉండడమే బక్రీద్ ఇచ్చే సందేశం అని ముస్లిం మైనార్టీలు తెలిపారు. పెద్ద ఎత్తున ముస్లిం మైనార్టీ సోదరులు షేక్ షాబుద్దీన్ దర్గా వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మృతి చెందిన తమ పెద్దలను స్మరించుకుంటూ బక్రీద్ వేడుకలు నిర్వహించారు.

## ఉప్పల్ పై ఓవర్ బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలి

### కారిడార్ పనులను పరిశీలించిన ఉప్పల్ బీజేపీ నాయకులు



**ఉప్పల్ జూన్ 7 (నిఘా న్యూస్)**
కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టత్మకమైన ప్రాజెక్ట్ ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులను బీజేపీ ఉప్పల్ అధ్యక్షులు మర్నేని ఫణీంద్ర ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు శనివారం పరిశీలించడం జరిగింది. ఈ సందర్బంగా ఫణీంద్ర మీడియా తో మాట్లాడుతూ ల్యాండ్ అక్విజిషన్, కాంట్రాక్టు లోపాలు వల్ల జరిగిన జాప్యం తో ప్రజలు చాల ఇబంది పడ్తున్నారని , ఆర్ఎన్ కూన్స్ట్రక్షన్, గాయత్రి కన్స్ట్రక్షన్ సంయుక్తంగా చేస్తున్న ప్రాజెక్ట్ సైట్ ను సందర్శించి ప్రాజెక్ట్ మేనేజర్ అశోక్ బంగారం తో మాట్లాడి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తయేలా చూడాలని సూచించడం జరిగింది. ఎలివేటెడ్ కారిడార్ సంబంధించి మొత్తం 142 సిగ్మెంట్లు ఉన్నాయని ఇప్పటివరకు 48 సిగ్నెంట్లు మాత్రమే పూర్తయ్యాయని అన్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు సంబంధించిన వివరాలు ప్రాజెక్టు మేనేజర్ అశోక్ బంగారం, సేఫ్టీ మేనేజర్ శ్రీకాంత్ విషయాలు తెలియజేశారు. కారిడార్ పనులు వేగవంతం పై క్లుప్తంగా రిపోర్ట్ తయారుచేసి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కి అందజేయడం జరుగుతుందని ఫణీంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తీగ విఠల్ రావు ముదిరాజ్, పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్, జూలూరి శ్రీధర్ గుప్తా, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మద్దెల పద్మ, అడెపు రమేష్, గురువయ్య, లక్ష్మణ్, సతీష్ గౌడ్, రాజు, చారి, నితీష్, అభిరామ్, శ్రీనివాస్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ సంస్కరణలతో భారత్ కు ప్రపంచ స్థాయి గుర్తింపు

## ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్



**లోకేశ్వరం జూన్ 7 (నిఘా న్యూస్)**
దేశహితం కోసం ప్రధాని నరేంద్ర మోదీ తన 11సంవత్సరాల పాలన లో ఎన్నో మార్పులకు శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్అన్నారు. శనివారం భైంసా పట్టణం లోని ఎస్. ఎస్. జిన్నింగ్ ఫ్యాక్టరీలో పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో మోదీ 11 సంవత్సరాల పాలన పై ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడారు. నోట్ల రద్దు చారిత్రాత్మక నిర్ణయం అని, ఈ నిర్ణయంతో పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ ను చిన్నభిన్నాం చేసిన ఘనత మోదీ దే నన్నారు. ఆపరేషన్ సింధూర్ తో శత్రు దేశాన్ని గజ గజ లాడించామన్నారు. ఓకే చట్టం ఓకే దేశం నినాదం తో 370 ఆర్టికల్ ను రద్దు చేయడం జరిగిందన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు అయ్యాయన్నారు. కేంద్రం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి కార్యకర్త ప్రజల్లో తీసుకెళ్లాలని అన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. అనంతరం 11సంవత్సరాల పాలన ప్రోగ్రాం కన్వీనర్ గా ఎన్నికైన ముల్లవార్ అనిల్, కో కన్వీనర్ బండారి దిలీప్ ను శాలువాతో సత్కరించారు. కార్యక్రమం లో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్, పట్టణ అధ్యక్షులు రావుల రాము, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుపోతుల మల్లేష్,నాయకులు గాలి రవి,తుమొల్ల దత్తాత్రి తదితరులు ఉన్నారు.

# స్వయం ఉపాధిపై మహిళలకు అవగాహన సదస్సు

## అలీప్ సంస్థ అధ్యక్షులు రమాదేవి



**మెదక్ జూన్ 7 (నిఘా న్యూస్)**
మెదక్ జిల్లా నర్సాపూర్ లో గల గ్రామీణ ప్రాంతాల స్వయం సహాయక బృందాల మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలనే సదుద్దేశంతో అలీప్ సంస్థ అధ్యక్షులు రమాదేవి సారథ్యంలో (అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్ప్రెనియర్ అఫ్ ఇండియా) అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రపంచ బ్యాంక్ నిధులతో భారత ప్రభుత్వ నిర్వహిస్తున్న ర్యాంప్ (రైసింగ్ అండ్ యాక్సలరేటింగ్ ఎం ఎస్ ఎం ఇ పెర్ఫార్మెన్స్ ) లో భాగంగా తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమల శాఖ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలతో సంయుక్తంగా గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఔత్సాహిక మహిళలకు అవగాహన సదస్సు తదనంతరం పదిహేను రోజుల పరిశ్రమ నిర్వహణ, ఉత్పత్తుల మార్కెటింగ్ మెళుకువలు నైపుణ్యాభివృద్ధి శిక్షణ నిర్వహించడం జరగనుంది. ఆచరణీయ పరిశ్రమలకు ఉద్యమి రిజిస్ట్రేషన్ బ్యాంకుల ద్వారా రుణ సహాయం ఇప్పించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సరస్వతి,జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ మోహన్, జిల్లా వయోజన విద్యా అధికారి మురళి,అలీప్ ప్రాజెక్ట్ ఆఫీసర్ కాసిం మహమ్మద్, ప్రాజెక్టు కోఆర్డినేటర్ కిరణ్, నర్సాపూర్, శివంపేట మండలాల ఏపిఎంలు మార్గం గౌరీ శంకర్ వెంకటేశ్వర్లు, డి యం జి. దత్తాత్రి.సీసీలు భాగ్య, రవీందర్, ఆంజనేయులు, పోచయ్య, భాగ్య, స్వప్న, మమత, కల్పన, సీఏ లు బాలేష్,శివలక్ష్మి నరేష్ శ్రీనివాస్, రజిని, పాండు,పర్వతాలు,స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# త్యాగాలకు ప్రతీక పవిత్రకు నిదర్శనం బక్రీద్



**కూకట్ పల్లి జూన్ 7 (నిఘా న్యూస్)**
బాలానగర్ డివిజన్ పరిధిలోని బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి బక్రీద్ పర్వదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ డివిజన్ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఖాజా (ఉమర్) శనివారం ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ సంస్కృతి చాలా గొప్పదని, విభిన్న కులాల మతాల సమ్మేళనమని ముస్లింలు అతి పవిత్రంగా జరుపుకునే త్యాగానికి నిదర్శనం బక్రీద్ పండుగలో వారు సంపాదించే సంపాదనలో ఇతరులకు పంచిపెట్టడం చాలా గొప్ప విషయమని భారతదేశం సర్వమతాల సమ్మేళనమని అన్ని మతాలు కలిసి పండుగలు జరుపుకునే సాంప్రదాయం మనదేశంలో దేశంలో ఉందని మన దేశ లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటూ ముందుకు పోదామని పిలుపునిచ్చారు. ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా జరుపుకున్నారని ఈదుల్ అల్లా దయతో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ ఖాజ, ఎండి. రహమత్, ఎండి. అద్నాన్, ఇర్షాన్, ఇస్రార్ తదితరులు ప్రార్థనలో పాల్గొన్నారు.

# భవన నిర్మాణ పనులు పర్యవేక్షించిన రజిత రెడ్డి

## బీరప్పగడ్డలో కొనసాగుతున్న కురుమ సంఘం భవన నిర్మాణ పనులు



**ఉప్పల్ జూన్ 7 (నిఘా న్యూస్)**
ఉప్పల్ లోని భారత్ నగర్ లో రూ. 30 లక్షలతో చేపడుతున్న ఉప్పల్ కురుమ సంఘం రెండవ అంతస్తు భవన నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజిత రెడ్డి శనివారం పనులను ఉప్పల్ కురుమ సంఘం నాయకులతో కలిసి పరిశీలించారు. పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గొరిగే మల్లేష్ కురుమ ,జోన్ ఉపాధ్యక్షులు గొరిగే పెద్ద మల్లేష్ కురుమ ,వెలుగు గుట్ట దేవస్థానం చైర్మన్ జన్ని రఘు కురుమ ,ఉప్పల్ కురుమ సంఘం అధ్యక్షులు చిందం వెంకటేశ్ కురుమ ,సల్లా ప్రభాకర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ బర్ల కృష్ణ కురుమ ,సలహాదారులు గొరిగే ఐలయ్య కురుమ, సంగం నాయకులు బట్టికిరి బీరప్ప ,కురుమ యువత అధ్యక్షులు ముత్యం గారి రాకేష్ కురుమ ,మహిళా అధ్యక్షురాలు బండారు మంజుల , సోము బాలమణి కురుమ ,మోటే నరసింహ కురుమ ,లతా గొరిగే లలిత బట్టికిరి కుమార్ గొరిగే మహేష్ కురుమ, బర్ల బాలరాజ్, అడ్వకేట్ సోము బాలకృష్ణ, బచ్చా రాము, గొరిగే శివాజీ కురుమ, తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టి మనుషులను తట్టి నిలబెట్టిన కమ్యూనిస్టులు

## సిపిఐ నాయకులు ఆందోజు రవీంద్ర చారి




**అబ్దుల్లాపూర్ మెట్ జూన్ 7(నిఘా న్యూస్)**
ప్రజల కోసం పని చేసే పార్టీ, మట్టి మనుషులకు అండ సిపిఐ జెండా అనిసిపిఐ నాయకులు అందొజు రవీంద్ర చారి అన్నారు. శనివారం పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధి కుత్బుల్లాపూర్ గ్రామ శాఖ మహాసభ సందర్బంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి పార్టీ పతావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దేశంలో 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న పార్టీ ఎట్టి మనుషులను తట్టి లేపి ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ఏజెండాగా ఏ స్వార్థం లేకుండా అనునిత్యం ప్రజల కోసం అధికారం ఉన్నా లేకున్నా పేద మధ్య తరగతి ప్రజలకు అండగా నిలిచిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని గుర్తు చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు దేశంలోనీ వామపక్ష పార్టీలు ఏకం కావాలని, మతోన్మాద పార్టీలను బొంద పెట్టాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మూసి పరివాహక ప్రాంతమైన కుత్బుల్లాపూర్ గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను ముఖ్యంగా దోమల బెడద, నీటి సమస్య, మూసి దుర్గంధపు వాసన, ఇతర మౌలిక సమస్యల పరిష్కారం కోసం అధికారులు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ శాఖ కార్యదర్శిగా పొన్నాల యాదిగిరితో పాటు14 మందితో కూడిన కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకునట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, జిల్లా ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ అజ్మీర్ హరిసింగ్ సింగ్ నాయక్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి దిగోజ్ వేణుగోపాల చారి పాల్గొన్నారు.

## ఫతేనగర్ బ్రిడ్జి మరమ్మతులకు కృషి

### కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి క్రాంతి ముదిరాజ్



**కూకట్ పల్లి జూన్ 7 (నిఘా న్యూస్)**
కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు కాలయాపన చేసి ఫతేనగర్ బ్రిడ్జ నిర్మాణం చేయలేక పోయారని ఫతేనగర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి క్రాంతి ముదిరాజ్ ఆరోపించారు. ఈ సందర్భంగా క్రాంతి మాట్లాడుతూ అధికారంలో ఉండి పదేళ్ల ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ సతీష్ గౌడ్ శిథిలావస్థకు చేరిన బ్రిడ్జ నిర్మాణం చేయలేక పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 17 నెలలు అవుతుందని, సవత్సరాలు గడిచినా చేయలేని పని తక్షణమే నిర్మించాలని కోరారు. గడిచిన పదేళ్లలో బ్రిడ్జ నిర్మాణం చేయలేక పోయారని కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం తప్ప ఏమీచేయలేక పోయాయని, బీఆర్ఎస్ నాయకుల తీరు ప్రజలు కేసీఆర్ ను నమ్మే పరిస్థితిలో లేరని గమనించాలని కోరారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఫతేనగర్ బ్రిడ్జ నిర్మాణం చెప్పటి ఈ సమస్య గురించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వాహన దారులకు ట్రాఫిక్ సమస్య నుంచి విముక్తి కల్పిస్తామని క్రాంతి ముదిరాజ్ హామీ ఇచ్చారు.

## బాగ్ అంబర్ పేట్ బిజెపి నూతన కార్యవర్గం

### డివిజన్ అధ్యక్షులుగా పుల్లూరు నాగరాజు



**అంబర్ పేట జూన్ 7(నిఘా న్యూస్)**
బాగ్ అంబర్ పేట్ డివిజన్ భారతీయ జనతా పార్టీ నూతన కార్యవర్గాన్ని నియమించారు. ఈ మేరకు డివిజన్ పార్టీ అధ్యక్షుడు పుల్లూరు నాగరాజు చారి శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. డివిజన్ ఉపాధ్యక్షులుగా పరమేష్ యాదవ్, రోహిత్ రాజ్ గౌడ్, సునంద, రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా బాలకృష్ణ, యోగేష్ గౌడ్, కార్యదర్శులుగా శ్రీనివాస్, రవీందర్, విజయలక్ష్మి,జి శ్రీనివాస్, మస్తానమ్మ , కోశాధికారిగా బి. శివ, కార్యవర్గ సభ్యులుగా కళ్యాణ్ గౌడ్,సోమనాథ్, నరేందర్ ముదిరాజ్,వెంకటేష్, దేవయ్య,బాలకృష్ణ,వెంకన్న, విజయ్, కృష్ణ,రామకృష్ణ, మహేష్, కౌసల్య, సదానంద్, స్వాతి, మమత, సరళ, సుగుణ, శేఖర్ బాలాజీ, రామ్ రెడ్డి అనిల్ కుమార్, అఖిల్ అనిల్ కుమార్, ప్రశాంతి, కిరణ్ యాదవ్, క్రాంతి కుమార్ యాదవ్, లక్ష్మి, శారద, శైలజ, లావణ్య, రాజ్యలక్ష్మి,రుక్మిణి, అనురాధలు నియమితులయ్యారు. అదేవిధంగా డివిజన్ బిజెపి యువమోర్చా అధ్యక్షుడిగా రాఘవేంద్ర చారి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా మహేష్ గౌడ్, మహిళా మోర్చా అధ్యక్షురాలిగా కనక లక్ష్మి, ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా నర్సింగ్, మైనార్టీ మోర్చా అధ్యక్షుడిగా ఎండి షరీఫ్, ఎస్టి మోర్చా అధ్యక్షుడిగా గోపాల్ లు నియమితు లయ్యారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం



**చిలుకానగర్ జూన్ 7 (నిఘా న్యూస్)**
చిల్కానగర్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత చిల్కానగర్ డివిజన్లోని సాయిరాం నగర్ కాలనీ నివాసి కొల్లూరి సమ్మమ్మ వారి నివాసానికి వెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వారికి ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్నా తనను సంప్రదించమని కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పారు. సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరమని అర్హులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నియోజకవర్గంలోని ప్రజలందరికీ ఏదో ఒక రకంగా సహాయ పడుతున్నారని అదేవిధంగా సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధిత కుటుంబాలకి ఎక్కువ డబ్బులు అందేలా ప్రత్యేక చొరవ చూపుతున్నారని వారికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ , ఎద్దుల కొండల్ రెడ్డి కోకొండ జగన్, ముద్దం శ్రీనివాస్ యాదవ్ , బాలకృష్ణ గౌడ్,శ్యామ్, బంటి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

### బడిబాట కార్యక్రమంలో మండల విద్యాధికారి జయరాములు




**పెబ్బేరు జూన్ 7 (నిఘా న్యూస్)**
ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని బడీడు ఉన్న ప్రతి ఒక్కరిని ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని మండల విద్యాధికారి జయరాములు అన్నారు. శనివారం పెబ్బేరు మండలంలోని రంగాపురం గ్రామం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం,రాగిజావ ఉచిత పాఠ్య పుస్తకాలు,ఉచిత నోటు పుస్తకాలు అందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోవర్ధన్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రయ్య, ఉపాధ్యాయులు,అంగన్వాడి కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ సురేష్ కు ప్రెస్ క్లబ్ నివాళులు




**ఉప్పల్ జూన్ 7(నిఘా న్యూస్)**
దివంగత సీనియర్ జర్నలిస్ట్ మాదిరాజు సురేష్ కు ఉప్పల్ ప్రెస్ క్లబ్ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా ప్రెస్ క్లబ్ సభ్యులు నివాళులర్పించి, సందర్భంగా సురేష్ సేవలను గుర్తు చేశారు. ప్రెస్ క్లబ్ నిర్మాణం నుంచి మొదలుకొని క్లబ్బు అభివృద్ధిలో ఆయన పాత్ర ఎంతో ఉందని పేర్కొన్నారు.

## 11 ఏళ్లలో మోడీ అమృతకాలం పాలన పై అవగాహన



**శ్రీకాళహస్తి జూన్ 7 (నిఘా న్యూస్)**
శ్రీకాళహస్తి పట్టణంలో భారతదేశపు అమృత కాలం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి , తిరుపతి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయ్యి 11 సంవత్సరాలు జూన్ 9వ తేదీకి పూర్తి అవుతున్న సందర్భంగా వారు చేసిన సేవలను, సంక్షేమ పథకాలను బిజెపి కార్యకర్తలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మేలగార సుబ్రహ్మణ్యం గోపాల్ అయ్యప్ప గరికపాటి రమేష్ అమర్నాథ్ కండిగ ఉమ, బిజెపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పిల్లలకు ఒత్తిడి లేని చదువులపై శిక్షణ



**పెబ్బేరు జూన్ 7 (నిఘా న్యూస్)**
వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం కంచిరావుపల్లి సమీపంలో ఉన్న శ్రీ రితంభర ఇంటర్నేషనల్ విద్యాలయంలో విద్యార్థుల, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పిల్లల చదువులపై ఒత్తిడి లేకుండా ఎలా చదివించాలి, వారి పట్ల ఎలా ప్రవర్తించాలనే విషయాలపై పూర్తిస్థాయిలో అవగాహన శనివారం సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గమనం మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు సంస్కారం నేర్చుకోవాలని తల్లి గర్భంలో నుంచే మనం చేసే ప్రవర్తనను బట్టి పిల్లలు కూడా ఉంటారని, “ప్రహ్లాదుడు” గా విద్యార్థులు పెరుగుతూ, ఎదుగుతూ ఆలోచించాలని, పిల్లలతో తల్లిదండ్రులు కూడా అన్ని విషయాలు షేర్ చేసుకుంటూ పిల్లలకు సమయం కేటాయించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రితాంబర విద్యాలయం మేనేజ్మెంట్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ లో అదృశ్యమైన యువకుడు



తూప్రాన్ జూన్ 7 (నిఘా న్యూస్) మనోహరాబాద్ మండలం రామయపల్లి సమీపంలో గల కాకతీయ పైపుల కంపెనీలో శుక్రవారం పనిచేయుటకు వెళ్లి తిరిగి రాలేదని తన భార్య కాలకంటి శ్వేత తూప్రాన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. కాలకంటి సురేష్ (28) గత ఆరు సంవత్సరాల క్రితం శ్వేతతో వివాహం జరిగింది. ఇతనికి ఇద్దరు కుమారులు ఉన్నారు. బ్రతుకు దెరువు నిమిత్తం రామాయపల్లి ప్రైవేట్ కంపెనీలో పనిచేయుచు జీవనం కొనసాగిస్తున్నాడు, అయితే శుక్రవారం ఉదయం కంపెనీలో విధులు నిర్వహించే క్రమంలో వెళ్లి తిరిగి రాలేదని తన భర్తకు ఎన్ని సార్లు ఫోన్ చేసినా స్విచ్ ఆఫ్ చేసి వుండడంతో సమీప బంధువులను అడిగిన ఆచూకీ తెలియ రాలేదని తూప్రాన్ పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసుగా భార్య శ్వేత ఫిర్యాదు చేసింది, తూప్రాన్ పోలీసులు దరఖాస్తు స్వీకరించి కేసు నమోదు చేశారు.

## ఇంటి నుంచి బయటకు వెళ్ళిన వ్యక్తి అదృశ్యం



**మల్కాజిగిరి జూన్ 7 (నిఘా న్యూస్)**
ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన మల్కాజిగిరి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మల్కాజిగిరి వసంతపురి కాలనీకి చెందిన సాయిగంగాధర్ (40) కాంట్రాక్ట్ వర్క్ చేస్తుంటాడు. జనవరి లో ఆయన భార్య పని నిమిత్తం తన ఇంటి నుండి బయటకు వెళ్ళింది. ఆమె ఇంటికి తిరిగి వచ్చి చూసే సరికి లాక్ చేసి ఉంది. అప్పుడు ఆమె తన భర్త ఆచూకీ కోసం వాకబు చేసినా ఫలితం లేదు. అతను ఇంటికి తిరిగి రాలేదు. అతని మొబైల్ స్విచ్ ఆఫ్ చేసి ఉంది. బాధితురాలు శనివారం మల్కాజిగిరి పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ ఐ కొండల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తప్పిపోయిన మనిషి ఎత్తు 5.9 అడుగులు, నలుపు రంగు, తెలుగు, హిందీ మాట్లాడగలడు. ఎవరికైనా ఆచూకీ తెలిస్తే మల్కాజిగిరిపోలీసు స్టేషన్ కు సమాచారం అందజేయాలని ఎస్ఐ కొండల్ కోరారు.

# రామంతపూర్ పద్మశాలి సంఘం ప్రమాణ స్వీకారం




**రామంతాపూర్ జూన్ 7 (నిఘా న్యూస్)**
రామంతపూర్ పద్మశాలి సంఘం ఎన్నికల లో భాగంగా రామంతపూర్ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా కొండా కృష్ణమూర్తి , ప్రధాన కార్యదర్శిగా సిరిసాల విజయ ప్రకాష్ , కోశాధికారిగా కొంగరి బాలచంద్రయ్య , ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన కొండ కృష్ణమూర్తి మాట్లాడుతూ రామంతపూర్ పద్మశాలి సంఘం అభివృద్ధికై పాటుపడుతూ సంఘాన్ని ముందంజలో ఉంచుతానని, ప్రతి ఒక్కరిని కలుపుకొని పెద్దల సూచనలు సలహాలను కమిటీ యొక్క వినతులను తీసుకొని ముందుకు పోతానని రామంతపూర్ పద్మశాలి సంఘాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని చెప్పారు. సలహాదారులు పి.వి. రామ నర్సయ్య, గుండ్ల రవీందర్, సంఘం పెద్దలు జన్ను వెంకటయ్య, రాపోలు రాములు, వనం యాదగిరి, చిక్క సత్యనారాయణ, రాపోలు రామచంద్రయ్య, రాపోలు బిక్షమయ్య, వర్కాల పెంటయ్య, తిరందాసు లక్ష్మయ్య, పాల్గొని రామంతపూర్ పద్మశాలి సంఘం నూతన కమిటీని ఎలక్షన్ ఆఫీసర్ అడ్వకేట్ మాచర్ల రంగయ్య నూతనంగా ఎన్నికైన నూతన కమిటీని ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది,

ఉపాధ్యక్షులుగా వర్కాల స్వామి, సంగిశెట్టి యాదగిరి, ఏలే రమేష్, జాయింట్ సెక్రెటరీలుగా రాపోలు శేఖర్, గజం మురళి, ఆర్గనైజింగ్ సెక్రటరీలు సంఘం వేణు, మునగపాటి నరసింహులు, సహాయ కోశాధికారిగా దునుక మురళి, కార్యవర్గ సభ్యులుగా ఉలుగొండ నారాయణదాసు, గంజి సురేష్, గాడి పల్లి లక్ష్మీనారాయణ, పెండాల నరసింహ, ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం గత పాలకమండలిని జ్ఞాపికలతో సన్మానించారు.

## బక్రీద్ ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

### సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి



**శ్రీకాళహస్తి జూన్ 7 (నిఘా న్యూస్)**
శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ సందర్భంగా ఈదులగుంట ఈద్గాకు ముస్లిం మత పెద్దలు ఆహ్వానం మేరకు విచ్చేసి మైనారిటీ సోదరులతో కలిసి బక్రీద్ నమాజ్ చేసి అనంతరం ముస్లిం మత పెద్దలు ముస్లింల సంప్రదాయ ప్రకారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగ నిరతికి బక్రీద్ పండుగ నిదర్శనమని అన్నారు. ధనిక, పేద అన్న తారతమ్యం లేకుండా రాగద్వేషాలకు అతీతంగా మైనారిటీలందరూ భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ దాన గుణం, సేవాగుణం అలవర్చుకోవాలని చెప్పారు. బక్రీద్ విశిష్టతలో భాగమైన ఖుర్బానీని చుట్టుపక్కల వారికి దానంగా అందజేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీకాళహస్తి ముస్లిం సోదరుల కోసం ఏ చిన్న సమస్య వచ్చినా వెన్నంటే ఉంటానని నాన్న బొజ్జల గోపాలకృష్ణారెడ్డి, ఏ విధంగా మీకు సహాయ సహకారాలు అందించారో అదేవిధంగా గెలిచిన మూడు నెలల్లోనే మీరు అడిగిన విధంగా ఈద్గా నమాజ్ వాల్, నమాజు చదువుకునే విధంగా కింద ప్లాట్ఫారం. జంగిల్ క్లియరెన్స్. షాది మహల్ మరమ్మత్తులు పెయింటింగ్ పనులు పూర్తి చేశానని తెలిపారు. ముస్లింల అభివృద్ధి కోసం పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని. మసీదులు. మదర్సాలు అభివృద్ధి కొరకు ప్రభుత్వంతో చర్చించి మీకు సహాయ సహకారాలు అందిస్తానని బక్రీద్ దువాలో తెలిపారు. ముస్లిం సోదరులను ప్రకారం ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు అక్రమ్,ముక్తిన యీమ్ ,గవర్నమెంట్ ఖాజీ మున్నాభాయ్, నూరుల్లా,అంజద్ భాష,రెహనా,నాయకులు,ముని రాజా నాయుడు ,రాష్ట్ర మైనార్టీ కార్య నిర్వాహ కార్యదర్శి ,షాకీర్ అలీ,జిలాని భాష,ఖాదర్ బాషా,షఫీ.,మస్తాన్,అస్మత్,బషీర్,అబ్దుల్ కరీం, మస్తాన్,మీర్జా,షఫీ బాయ్,షాజిద్,ఖాదర్ వల్లి,కరీం,మీర్జా భాయ్,ముజీబ్, మిర్జా ఆరిఫ్,తదితర మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డల వివాహాలకు అండగా నాగార్జున డెయిరీ




**హుజురాబాద్ జూన్ 7 (నిఘా న్యూస్)**
హుజురాబాద్ మండలం మంతనపల్లి గ్రామానికి చెందిన మంతెన ఐలయ్య కుమార్తె మంతెన సుకన్య వివాహం శనివారం ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు నాగార్జున డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ పుల్లూరు ప్రభాకర్ రావు హాజరై, వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా డెయిరీ తరపున సుకన్య వివాహానికి రూ. 10,116 ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా పుల్లూరు ప్రభాకర్ రావు మాట్లాడుతూ నాగార్జున డెయిరీకి పాలు సరఫరా చేసే ప్రతి గ్రామం నుండి, ప్రతి పాడి రైతు ఆడబిడ్డ వివాహానికి డెయిరీ ద్వారా పుస్తే మట్టెలు” బదులుగా రూ. 10,116 అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు 577 మంది ఆడబిడ్డల వివాహాలకు రూ. 58,36,932 సహాయం అందించామని వివరించారు.నాగార్జున డెయిరీ చేపడుతున్న కార్యక్రమాలను ఆయన వివరిస్తూ, పాడి పశువుల కొనుగోలుకు రుణాలు, సాధారణ బీమా, ప్రమాద బీమా, లక్ష రూపాయల పశువుల బీమా, వైద్య సదుపాయం వంటి కార్యక్రమాలు చేపడుతున్నందునే పాడి రైతులు తమను కుటుంబ సభ్యులుగా భావించి తోడుగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ప్రైవేట్ డెయిరీ రంగంలో అత్యధిక పాల సేకరణ కలిగిన డెయిరీ నాగార్జున డెయిరీ అని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డెయిరీ డైరెక్టర్ గణేష్ రావు, డెయిరీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఆకునూరి సుధాకర్, సీసీఎం మల్లారెడ్డి, సూపర్వైజర్ శ్రీధర్ రావు, స్థానిక ఏజెంట్ నరేందర్ రెడ్డి, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన బక్రీద్ వేడుకలు

## మసీదుల వద్ద శాంతి భద్రతలను పర్యవేక్షించిన డీసీపీ సునీత రెడ్డి ఏసీపీ జానకి రెడ్డి




**మహేశ్వరం జూన్ 7(నిఘా న్యూస్)**
త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పర్వదిన వేడుకలు జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలో ఘనంగా జరిగాయి. ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో వేడుకలను నిర్వహించుకున్నారు. పండుగ సందర్భంగా మసీదులు, ఈద్గాలకు తెల్లవారుజాము నుంచే క్యూకట్టారు. ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. కొత్తబట్టలు ధరించి పండుగ వాతావరణంలో జరుపుకున్నారు. ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బక్రీద్ ప్రత్యేక ప్రార్థనలు పాతబస్తీ శివారు ప్రాంతాలైన పహాడిషరీఫ్, జల్పల్లి, వాది యె ముస్తఫా, షాహిన్ నగర్ మర్కాస్ . కొత్తపేట ఈద్గాలలో ముస్లింలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా జల్పల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఈద్గాల వద్ద సౌకర్యాలు కల్పించారు. మహేశ్వరం డీసీపీ, సునీతా రెడ్డి, ఏసీపీ జానకి రెడ్డి, బాలాపూర్, పహాడిషరీఫ్ ఇన్స్పెక్టర్లు, సుధాకర్, గురువా రెడ్డి, లు ఈద్గాల వద్ద బందోబస్త్ ను పరిశీలించారు, మున్సిపాలిటీ మాజి వైస్ చైర్మన్ యూసుఫ్ పటేల్, నాయకులు మన్సూర్ అలీ, అబ్దుల్ రవూఫ్, సయ్యద్ అలీ, హుస్సేన్, ఇక్బాల్ బిన్ ఖలీఫా, హసన్ షా, జాఫర్ బామ్, ఇద్రిష్, అబ్బాస్, తదితరులు, ముస్లిం సోదరులుప్రార్థన చేసిన అనంతరం మాట్లాడుతూ నమాజ్ చేసి బక్రీద్ పండుగ రోజున ఏ జంతువును బలి ఇచ్చినా దాని మాంసాన్ని మూడు భాగాలుగా చేసి ఈ మూడు భాగాలలో కొంత భాగాన్ని పేదలకు పంచుతారన్నారు. రెండవ భాగాన్ని బంధువులకు పంచి, మూడవ భాగాన్ని ఇంటివారు ఉపయోగించే సంప్రదాయం ఉందని తెలిపారు. బక్రీద్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ముగియడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రశాంతంగా బక్రీద్ పండుగ ముగియడంతో భారీ బందోబస్తు నిర్వహించి అందుకు కారణమైన పోలీసులను ముస్లిం సోదరులు , వివిధ పార్టీల నాయకులు అభినందించారు.



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య జన్మదిన వేడుకలు శనివారం నగరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు వివిధ పార్టీల నేతలు పాల్గొన్నారు.
ముషీరాబాద్ జూన్ 7 (నిఘా న్యూస్)

## పసుపులేటిని సన్మానించిన జనసేన నేతలు



**శ్రీకాళహస్తి జూన్ 7 (నిఘా న్యూస్)**
శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు హస్తకళ ల రాష్ట్ర అభివృద్ధి చైర్మన్ చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులాటి హరిప్రసాద్ ని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హస్తకళల అభివృద్ధి దిశగా ప్రతి ఒక్క జనసేన నాయకులు పని చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, తేజ, మనీ,మహేష్, లక్ష్మణ్,ప్రదీప్, నవీన్, హరి, గిరిబాబు, చందు, వెంకటేష్,వీర మహిళలు కవిత, శారద, పూజిత, తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుతంగా ముగిసిన బక్రీద్ వేడుకలు



**ముషీరాబాద్ జూన్ 7 (నిఘా న్యూస్)**
బోలక్పూర్ బడి మస్జిద్ వద్ద బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ భద్రత పహారాలో ఉన్న సిబ్బందితో వివరాలు సేకరించడానికి సందర్శించిన ఎసిపి రమేష్, ఇన్స్పెక్టర్ రాంబాబు, సిబ్బందితో కలసి బోలక్పూర్ బడి మస్జిద్ వద్ద ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను, ప్రశాంత వాతావరణంలో జరుపుకున్నందుకు సంతోషం వ్యక్తం చేస్తూ భోలకూర్ ప్రజలకు పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## తూప్రాన్‌లో మొక్కలు నాటిన బిజెపి నేతలు



**తూప్రాన్ జూన్ 7 (నిఘా న్యూస్)**
భారత ప్రధాని మోడీజీ 11 ఏళ్ల అభివృద్ధి సాధనలకు గుర్తుగా తూప్రాన్ లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపించిన నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానమంత్రి అయ్యారు. ఆయన స్వచ్ఛమైన పరిపాలన విధానములో 11 సంవత్సరాలను విజయ వంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా పట్టణంలో మొక్కలు నాటినారు. దేశ పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్వచ్ఛభారత్ ను, నిర్వహించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా నాటిన మొక్కల ప్రాధాన్యతను గూర్చి బిజెపి నేతలు వివరించారు. ఇందులో అధ్యక్షులు జానకిరామ్ గౌడ్, తాటి విఠల్, నరసింహారెడ్డి, మధుసూదన్, నవీన్ ఉన్నారు.

## ఘట్కేసర్‌లో బక్రీద్ వేడుకలు



**ఘట్ కేసర్ జూన్ 7 (నిఘా న్యూస్)**
బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఘట్కేసర్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్. శనివారం శివారెడ్డి గూడ లోని ఈదుగా దర్గాకు వెళ్లి ముస్లిం సోదరులతో కలిసి బక్రీద్ పండగ శుభాకాంక్షలను తెలియజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రత శాంతి మానవత్వానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగ హృదయాల్ని మృదువుగా చేసి స్నేహ బంధాలను బలోపేతం చేస్తుందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం శాంతి అభివృద్ధి నింపాలని కోరుకుంటున్నాను అని ఆయన అన్నారు. మతాలు వేరైనా మన హృదయాలు ఒకటే అన్న భావనను భద్రపరచాలని మత సామరస్యాన్ని మరింత పురిపుష్టిగా తీర్చిదిద్దాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బేతాళ నర్సింగరావు, జమ మజీద్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ అను భాయ్, ప్రధాన కార్యదర్శి నబి, ఘట్కేసర్ మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ మైనారిటీ అధ్యక్షులు కుతుబుద్దీన్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎస్.కె షౌకత్ మియా, ఇమామ్, నాయకులు ఫిరోజ్, జహంగీర్, షకిల్, ఎంఏ ఖలీల్, సలీం, జహంగీర్, షకీల్, షాకీర్ పాల్గొన్నారు.

## కేంద్ర సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



**బాలాపూర్ జూన్ 7 (నిఘా న్యూస్)**

భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ సూచన మేరకు దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ 11 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా వికసిత్ భారత్, అమృత్ కాల్, సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమానికి ప్రధాని మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన అద్భుతమైన పథకాలను ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత, 30 రోజుల కార్యచరణ గురించి చర్చించడానికి మీర్పేట్ కార్పొరేషన్ 2 అధ్యక్షులు తులసి ముకేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మండల కార్యశాల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా 2047 నాటికి వికసిత్ భారత్ విశ్వగురు దేశంగా భారతదేశం ఆవిర్భావించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి అర్జున్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ సోమేశ్వర, జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు సత్తయ్య, కాసిరెడ్డి వేంకటేశ్వర రెడ్డి, కాశీరాం, జగన్ ముదిరాజ్, గోపీనాథ్, అమరేందర్ రెడ్డి, రమేష్ ముదిరాజ్, వేణుగోపాల్ రెడ్డి, దామోదర్ రెడ్డి, సుధాకర్ నేత, మల్లేష్, రంగా రెడ్డి, మల్లికార్జున్, సిద్దాల శ్రీనివాస్, సుభాష్ గౌడ్, రాజు చారి,శ్రీనివాస్ నాయక్, రవీంద్ర, సురేష్, ఆనంద్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ కు జ్ఞాపికను అందజేసిన టి పి సి సి కార్యదర్శి



**ఆలేరు జూన్ 7 (నిఘా న్యూస్)**

ఆలేరు నియోజకవర్గంలోని 1500 వందల, కోట్ల నిధులతో మంజూరైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు తుర్కపల్లి మండలం తిరుమల పూరం వారి. భభ్యగ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు శంకుస్థాపన ప్రారంభోత్సవానికి విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినీ శాలువాతో సన్మానించివారి జ్ఞాపికను అందజేసిన టిపిసిసి కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, బువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే మందలసామెల్,ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత, మాజీ జెడ్పిటిసి నీలం పద్మ, యాదగిరిగుట్ట మాజీ కౌన్సిలర్ గుండ్లపల్లి భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.%ళి8:36

## అమెరికా నుండి స్వదేశానికి చేరుకున్న ఎమ్మెల్యే పల్లా



**జనగామ జూన్ 7 (నిఘా న్యూస్)**

జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్ల రాజేశ్వర్రెడ్డి ఇటీవల అమెరికాలో జరిగిన బి.ఆర్.ఎస్ రజదోత్సవ సభలో పాల్గొని తిరిగి సదేశానికి చేరుకున్నారు హైదరాబాద్ శంషాబాద్ విమానాశ్రయంలో నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమెరికాలో టిఆర్ఎస్ పార్టీ నిర్వహించిన సభకు విశేష స్పందన తెచ్చుకుందన్నారు తెలంగాణ అభివృద్ధి మార్గాన్ని ప్రపంచానికి పరిచయం చేయడంలో ఇది మైలురాయిగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన ముస్లిం మత పెద్దలు



**వలిగొండ జూన్ 7 (నిఘా న్యూస్)**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి శనివారం మజీద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అఖిల్ పాషా నివాసానికి వెళ్లి బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులు మత సామరస్యంతో బక్రీద్ పర్వదినాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని తెలియజేస్తూ ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయనకు అఖిల్ పాషా కుటుంబ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బత్తిని లింగయ్య,జిల్లా కాంగ్రెస్ నాయకుడు బత్తిని సహదేవ్ గౌడ్, చెరుకు శివయ్య గౌడ్, చిలుగూరి సత్తిరెడ్డి, జిల్లా మైనార్టీ నాయకుడు అబ్దుల్ రవుఫ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మైసొల్ల ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ బక్రీద్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని



**వరంగల్ జూన్ 7 (నిఘా న్యూస్)**

బక్రీద్ అనేది త్యాగానికి, విశ్వాసానికి, అల్లాహ్‌కి విధేయతకు ప్రతీక అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం బక్రీద్ పండుగను పురస్కరించుకొని హనుమకొండ లోని పెద్దమ్మగడ్డలోని ఈద్గా లో ప్రత్యేక ప్రార్థనలు రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య తో కలిసి పాల్గొన్నారు. ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ అందరికీ నా హృదయపూర్వక బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్రమైన పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదర, సోదరీమణులకు సమాజంలోని ప్రతి ఒక్కరికి శాంతి, ఆనందం, ఐక్యత కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. బక్రీద్ అనేది త్యాగానికి, విశ్వాసానికి, అల్లాహ్‌కి విధేయతకు ప్రతీక. ప్రవక్త ఇబ్రాహీం అలైహిస్సలాం చేసిన త్యాగం మనందరికి నిస్వార్థత, ధైర్యం, భక్తి అనే విలువల్ని గుర్తు చేస్తుంది. ఈ పండుగ సారాంశం మనం పంచుకునే ప్రేమలో, సహనంలో, మానవత్వంలో ఉంటుంది.ఇవాళ మన తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తోంది. ఆయన దృష్టిలో ప్రతి మతస్తుడూ సమానంగా గౌరవించబడతాడు. మైనారిటీల కోసం విద్య, ఉపాధి, ఆరోగ్య రంగాల్లో అనేక పథకాలు తీసుకొచ్చారు. ముస్లిం సోదరులకు కావలసిన మౌలిక వసతులు, మసీదు అభివృద్ధి, గురుకుల పాఠశాలలు, మైనారిటీ కార్పొరేషన్ సహాయాలు ఈ ప్రభుత్వం ప్రాధాన్యతగా చూస్తోంది. తెలంగాణ రాష్ట్రాన్ని ఐక్యతతో కూడిన అభివృద్ధి రాష్ట్రంగా మార్చే దిశగా నడిపిస్తున్నది రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాస్వామ్య ప్రభుత్వం. మతసామరస్యాన్ని పరిరక్షిస్తూ, ప్రతి పండుగను ప్రతి వర్గంతో కలిసి జరుపుకుంటున్నాం.ఈరోజు మనందరం ఓ సంకల్పం చేసుకుందాం మతాలు వేరు, మనం ఒక్కటే పండుగలు మన హృదయాలను దగ్గర చేస్తాయి. బక్రీద్ సందర్భంగా పేదలకు, అవసరమైన వారికి తోడుగా నిలుద్దాం. మనం చూపే ప్రేమే అసలైన పండుగ. ఈ పవిత్రమైన బక్రీద్ పండుగ మన రాష్ట్రానికి శాంతిని, ఐక్యతను, అభివృద్ధిని తీసుకురావాలని, ప్రతి ఇంటిలో ఆనందాన్ని నింపాలని కోరుకుంటూ అందరికీ బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంబేద్కర్ రాజు, డివిజన్ అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్ స్థానిక నాయకులు,మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఫైళ్ల గణపతి రెడ్డికి పితృ వియోగం

## నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు

**వలిగొండ జూన్ 7(నిఘా న్యూస్)**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పులిగిల్ల గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిపిఎం పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సభ్యులు పైళ్ళ గణపతి రెడ్డి, తండ్రి పైళ్ల సత్తిరెడ్డి (75) శుక్రవారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందారు. శనివారం పులిగిల్ల గ్రామంలో జరిగిన అంతిమ యాత్రలో మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు,సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్ లతో కలిసి సత్తిరెడ్డి పార్థివ దేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చేరుపల్లి సీతారాములు, జహంగీర్,భాస్కర్ లు మాట్లాడుతూ పైళ్ల సత్తిరెడ్డి తన కుమారుడగు గణపతి రెడ్డి సిఐటియు పార్టీ నిర్మాణంలో పనిచేస్తున్న సందర్భంలో మంచి సహకారాన్ని అందించి ప్రోత్సహించారని అదేవిధంగా పులిగిల్ల గ్రామానికి తన కోడలు ఎంపీటీసీగా తమ ప్రోత్సాహంతో పనిచేశారని గుర్తు చేశారు. గ్రామంలో సిపిఎం నిర్వహిస్తున్న కార్యక్రమాలకు నిరంతరం సహకరించేవారని ఆయన మరణం కుటుంబ సభ్యులతో పాటు పార్టీకి కూడా నష్టమని ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరారు. వారి మరణానికి సంతాపాన్ని,కుటుంబానికి సానుభూతిని ప్రకటించారు. అంతిమ యాత్రలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ,పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు,సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరు మల్లేశం,పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు , పార్టీ మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు, వాకిటి వెంకటరెడ్డి, తుర్కపల్లి సురేందర్,కందడి సత్తిరెడ్డి, కల్కూరి రామచందర్, కర్ణకంటి యాదయ్య,శాఖ కార్యదర్శి బుగ్గ చంద్రమౌళి,సీనియర్ నాయకులు కళ్లెం సుదర్శన్ రెడ్డి,రేకల లక్ష్మీనారాయణ, దొడ్డి బిక్షపతి, శాఖ సహాయ కార్యదర్శి వేముల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కార్పొరేటర్ పూజలు



అల్వాల్ జూన్ 7 (నిఘా న్యూస్) మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని దేవాలయాలను కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ శనివారం కాంగ్రెస్ నాయకులతో కలిసి సందర్శించారు. రోడ్ నెంబర్ 11 అల్వాల్ హిల్స్ (రాణి విహార్) బాలాజీ టెంపుల్ (వెంకటేశ్వర స్వామి టెంపుల్) లో కార్పొరేటర్ , అల్వాల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డితో కలిసి హాజరై మూల మంత్ర హోమంను సందర్శిం చుకున్నారు. వెంకటేశ్వర స్వామి ఆలయంలో కల్యాణో త్సవం సందర్భంగా అర్చన, పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు, ఆశీర్వాదాలు తీసుకున్నారు.

ఈ సందర్భంగా వారిని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో సురేందర్ రెడ్డి , వెంకటేష్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, నాగేశ్వరరావు, ఉదయ్, విష్ణు, శ్రీనివాస్ గౌడ్, మల్లికా ర్జున్, కొండల్ రెడ్డి, టెంపుల్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వలిగొండలో విజయ డెయిరీని ప్రారంభించిన ఎమ్మెల్యే

**వలిగొండ జూన్ 7 (నిఘా న్యూస్)**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో నూతనంగా ఏర్పాటు చేసిన విజయ డెయిరీ పార్లర్ ను విజయ డెయిరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డితో కలిసి భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయ డైరీ పాల ఉత్పత్తులను స్వచ్ఛమైన పాలను వివిధ రకాల ఉత్పత్తులను మండల ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని అన్నారు. ప్రజలందరూ విజయ డైరీని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. విజయ డైరీలో సభ్యత్వం తీసుకుని పాలు పోసే ఉత్పత్తిదారుల ఇంట్లో జరిగే వివాహాలకు ఉన్నత చదువులకు ప్రోత్సాహక నగదు అందిస్తామని అన్నారు. గ్రామంలోని పాల ఉత్పత్తిదారులు విజయ సంస్థలో సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య భీమా నాయక్ శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు చెరుకు శివయ్య గౌడ్ బత్తిని లింగయ్య బత్తిని సహదేవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, కొండూరు సాయి కొండూరు భాస్కర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో విజయ డైరీ ఉమ్మడి నల్లగొండ డిప్యూటీ డైరెక్టర్ జి. ప్రదీప్ మేనేజర్ మహేష్, ప్రొపరేటర్ లు మల్లారెడ్డి, కుషాల్ రెడ్డి, రైతులు తుమ్మల ఆగిరెడ్డి, తుమ్మల మల్లారెడ్డి, లింగారెడ్డి విజయ డైరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆపిల్ ప్లే స్కూల్ ప్రారంభం



**వరంగల్ జూన్ 7 (నిఘా న్యూస్)**

కాజీపేట 47వ డివిజన్ బాపూజీ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆపిల్ ప్లే స్కూల్ ను ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విష్ణు జ్యోతి ప్రజ్వలన చేసి పాఠశాల కార్యకలాపాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా విష్ణు మాట్లాడుతూ, పిల్లల మౌలిక విద్యాభ్యాసానికి బలమైన పునాది వేయడమే ఈ తరహా ప్లే స్కూళ్ల ఉద్దేశ్యం. పిల్లలకు ఆడుతూ పాడుతూ నేర్చుకునే వాతావరణం కల్పించడం అభినందనీయం అని అన్నారు.

## కరాటే శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన కార్పొరేటర్



**ముషీరాబాద్ జూన్ 7 (నిఘా న్యూస్)**

గాంధీనగర్ డివిజన్ లో మార్షల్ ఆర్ట్ ను కార్పొరేటర్ పావని ప్రారంభించారు. చైనా,కేరళ లలో కుంగ్ ఫు, కరాటే, మార్షల్ ఆర్ట్స్ లో బ్లాక్ బెల్ట్ వేంకటేశ్వర రావు గ్రాండ్ మాస్టర్ ఆధ్వర్యంలో శిక్షణ కేంద్రం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ పావని మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ పొందడం ద్వారా యువత, శారీరకంగా ఆరోగ్యం తోపాటు ఆత్మ రక్షణకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ వినయ్ కుమార్,సీనియర్ నాయకులు శ్రీకాంత్, వి ఎస్ టి రాజు, విజయ్ నాథ్, విష్ణు ప్రసాద్ సురేష్ రాజు,అశోక్ నగర్ కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సూర్యప్రకాష్,సభ్యులు విజ్జి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి సహకారం

### సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్



**సీతాఫల్ మండి 7 జూన్ (నిఘా న్యూస్)**

ఉత్తమ విద్యా సంస్థగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ను తీర్చిదిద్దేలా తమ వంతు కృషి చేస్తామని సికింద్రాబాద్ శాసనసభ్యులు పద్మారావు అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ గా నియమితులైన డాక్టర్ జి.బంగ్ల భారతి శనివారం ఎమ్మెల్యేను కలిశారు.అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కొత్త భవనాల నిర్మాణం, ఇతరత్రా అంశాల్లో సహకరించాలని పద్మారావుకు విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఎమ్మెల్యే పద్మారావు మాట్లాడుతూ 2015 లో తమకృషి కారణంగా సితాఫలమండీ స్కూల్ లో జూనియర్ డిగ్రీ కాలేజీ ఏర్పాటు అయ్యిందని తెలిపారు. కొత్త భవనాల నిర్మాణానికి 29.75 కోట్ల మేరకు నిధులను గతంలో మంజూరు చేయించామని తెలిపారు.రానున్న సమయంలో డిగ్రీ కాలేజీ అభివృద్ధికి తమవంతు కృషి చేస్తానని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భారతితో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు.



హన్మకొండ రాజ్ హొటల్ వ్యవస్థాపకులు రాజన్ సతీమణి స్వరూప భౌతిక కాయానికి నివాళులర్పించిన బిజెపి నేతలు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు హన్మకొండ జిల్లా మాజీ అధ్యక్షురాలు రావు పద్మ, అమరేందర్ రెడ్డి జిల్లా కార్యదర్శి కూతురు రాజు తదితరులు నాయకులు మృతురాలి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

**వరంగల్ జూన్ 7 (నిఘా న్యూస్)**

## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన కార్పొరేటర్



**అల్వాల్ జూన్ 7 (నిఘా న్యూస్)**
మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని అల్వాల్ రోడ్ నెంబర్ 11 కమాన్ నుండి అల్వాల్ వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు 30 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను శనివారం స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్శంకుస్థాపన చేశారు. అనంత రం ఆయన మాట్లాడుతూ.. అల్వాల్ రోడ్ నెంబర్ -11 కమాన్ నుండి అల్వాల్ వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు రాకపోకలు మెండుగా ఉంటాయని తెలిపారు. పల్లవి స్కూలు విద్యార్థులు సాంట్ పాయిస్ విద్యార్థులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా ఉండటంతో దానిని దృష్టిలో పెట్టుకొని నూతనంగా సీసీ రోడ్ నిర్మాణం చేపడుతున్నా మని చెప్పారు. ఈ కార్యక్ర మంలో కాలనీవాసులు నర్సింగరావు, భూపాల్ రెడ్డి, శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి, బొబ్బిలి సురేందర్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, మల్లికార్జు న్, ఉదయ్ కుమార్, శ్రీనివాస్ గౌడ్, మదన్ గౌడ్, కృష్ణగౌడ్, సందీప్, ఆనంద్, వెంకటేష్, బబ్లూ, లడ్డు తదితరులు పాల్గొన్నారు.

## దంత వైద్య శిబిరానికి విశేష స్పందన




**మల్కాజిగిరి జూన్ 7 (నిఘా న్యూస్)**
మల్కాజిగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ఓరల్ / డెంటల్ హెల్త్ క్యాంప్‌ను నిర్వహించారు.జవహర్‌నగర్ ఆర్మీ కాలేజ్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ ఆధ్వర్యంలోమల్కాజిగిరి డెంటల్ సర్జన్ డా. పి.వినోద్ అధ్యక్షతన దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా. సి. ఉమా గౌరీ ఆదేశాల మేరకు ఒక-రోజు ఓరల్ / డెంటల్ హెల్త్ క్యాంప్‌ను నిర్వహించినట్లు వారు తెలిపారు. డా. మృణాళిని నేతృత్వంలో ఆర్మీ డెంటల్ కాలేజ్ వైద్య నిపుణులు, ప్యారామెడికల్ బృందం కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపారు.ఈ వైద్య శిబిరానికి మంచి స్పందన లభించిందని, మొత్తం 110 మంది రోగులు సద్వినియోగం చేసుకున్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో మల్కాజిగిరి డివిజన్ ఉపజిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. శోభా, మల్కాజిగిరి పీహెచ్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## జోనల్ కమిషనర్ ను కలిసిన కార్పొరేటర్ జితేందర్ నాథ్



**అల్వాల్ జూన్ 7 (నిఘా న్యూస్)**
కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపుర్వా చౌహన్ ను మచ్చబొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ కలిసి వివిధ సమస్యలను పరిష్కరించాల ని కోరుతూ వివిధ కాలనీల సభ్యులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్, పలు సమస్యలను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకుని వెళ్లారు. సిసి రోడ్లను మంజూరు చేయాలని, స్మశానవాటికలు, ఉద్యానవనాలు, బదిలీ స్టేషన్లు, ఇతర ముఖ్యమైన మౌలిక సదుపాయాలు సమస్యలను ఆయన వివరించారు. దీనికి జోనల్. కమిషనర్ సానుకూలంగా స్పందించారని, తను వ్యక్తిగతంగా కాలనీలు సందర్శించి అవసరమైన చోట కనీస సదుపాయాలు కల్పనకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని కార్పోరేటర్ తెలిపారు. అనంతరం కార్పోరేటర్ ఎస్ ఇ చెన్నారెడ్డిని కలిసి ఇవే సమస్యలను వివరించారు.



**కాచిగూడ డివిజన్ భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ఆర్. సంతోష్, సాయికుమార్ లను శనివారం కేంద్రమంత్రి గంగాపురం కిషన్ రెడ్డి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా డివిజన్ కమిటీలో తమకు ప్రాతినిధ్యం కల్పించిన పార్టీ పెద్దలకు వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కన్నె రమేష్ యాదవ్, బల్వీర్, అరవింద్, నందకిషోర్, సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.**
కాచిగూడ జూన్ 7(నిఘా న్యూస్)

## భగవతుని కృప లేని వారికి సుఖశాంతుల కరువు

### తిరుమల ధర్మ ప్రచార పరిషత్ జిల్లా ఇంచార్జ్ డా. మల్లు వేంకట రెడ్డి



**కర్నూలు/దేవనకొండ జూన్ 7 (నిఘా న్యూస్)**
జీవితం శాంతియుతంగా సాగాలంటే సద్గురువును ఆశ్రయించాలని, సద్గురువును ఆశ్రయిస్తే భగవత్కృప కలుగుతుందని, భగవతుని కృపలేనివారికి సుఖశాంతులు లభింపవని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో గత ఐదు రోజులగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోమాతకు పూజతో పాటు ఊరేగింపు చేసి, సామూహిక కుంకుమమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతిరోజు ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజనలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యం.అరున్ కుమార్, ఎం.పీ.టీ.సీ సభ్యులు ఎన్.శ్రీనివాసులు, ఆలయ ధర్మ కర్త కొండగేరి శ్రీరాములు, గ్రామ పెద్ద బోయ చెన్నప్ప, దుమ్ము వెంకటేశ్, దుమ్ము హనుమంతు, వడ్డె పులికొండ, భజన మండలి అధ్యక్షలు బాపులదొడ్డి రామచంద్ర, హార్మోనిస్ట్ కనుకు వెంకటరాముడు, తబలిస్ట్ కురువ మురళి, గాయకులు మాల రాజు ఆలయ మీడియా ఇంచార్జ్ ఉల్లిగడ్డల దివాకర్ ప్రభుత్వ ఉపాద్యాయులు డి. మధు, శివయోగి సిద్దరంగ లింగేశ్వర శివాచార్య స్వాముల వారి శిష్యులు జి. లక్ష్మన్న, బి. రంగస్వామి, ఉప్పర వీర సుంకన్న, మూలగేరి నరేంద్ర, తెలుగు మద్దిలేటి, పూజారి మాదన్న, మూలింటి మాదన్నతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.కార్యక్రమానికి సమన్వయకర్తగా ఇంజనీరింగ్ అసిస్టెంట్ బూడిదిన్నె మధు వ్యవహరించారు. కార్యక్రమానంతరం భక్తాదులకు మహా ప్రసాద వితరణ చేశారు.

# చెంగిచెర్లలో న్యాయస్థానం ఆదేశాలు బేఖాతరు

### సదరు స్థలాన్ని సందర్శించిన మున్సిపల్ కమిషనర్
### గాయత్రీ నగర్ లోనూ ఆలయం పేరుతో స్టేటస్కో ఉత్తర్వులు ఉన్న చోట నిర్మాణం
### రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన బోర్డును తొలగించిన వైనం
### పంచాయతీ నిర్మించిన ప్రహరీ గోడ కూల్చివేత



**బోడుప్పల్ జూన్ 7 (నిఘా న్యూస్)**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచెర్లలో గల 34 35 36 సర్వే నెంబర్ గల దళితుల భూమి కోర్టులో స్టే ఆర్డర్ లో ఉన్నప్పటికీ అక్రమార్కులు అక్రమంగా ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ కు, ఎమ్మార్వో కు, కలెక్టర్ కు అనేకమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ వారిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఇవన్నీ పరిగణలోకి తీసుకున్న మున్సిపల్ కమిషనర్ ఏ. శైలజ ఫెడరేషన్ నాయకులు రాపోలు రాములుతో కలిసి సంబంధిత సర్వే నెంబర్ లు గల భూమిలో పర్యటించి అక్రమంగా కడుతున్న నిర్మాణాలను పరిశీలించడం జరిగినది. సానుకూలంగా స్పందించిన కమిషనర్ మాట్లాడుతూ స్టేటస్ ఆర్డర్ లో ఉన్నటువంటి భూమిలో నిర్మాణాలు చేపట్టడం సరికాదని వారిపై తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అక్రమ నిర్మాణాలు తొలగించడం గాని, సీజ్ చేయడం గాని జరుగుతుందని తెలిపారు. ఇక్కడ ఎవరు కూడా నిర్మాణాలు చేపట్టరాదని తెలిపారు. అవసరమైన చోట ప్రభుత్వ ఉత్తర్వులు, బార్డర్ లు నాటుతామని అన్నారు. ఈ సందర్భంగా రాపోలు రాములు మాట్లాడుతూ 34 35 36 సర్వే నెంబర్లు గల భూమి మొత్తము 36 ఎకరాల 17 గుంటలు. ఈ భూమికి చెన్నయ్య అనే వ్యక్తి రక్షిత కౌలు దారుగా గతంలో నమోదై ఉన్నదన్నారు. అయితే స్థానికులు కొంతమంది పట్టేదారుతో కుమ్మక్కై కౌలుదారుకు ఎటువంటి ప్రమేయం లేకుండా లేఅవుట్ చేసి అమ్ముకోవడం జరిగిందన్నారు. అసలు ఈ భూమిలో కౌలు దారుకు 60 శాతం, పట్టాదారుకు 40 శాతం హక్కుదారులై ఉంటారన్నారు. గతంలో కౌలుదారులు వ్యవసాయం చేసేవారన్నారు. కౌలుదారులను భయభ్రాంతులకు గురిచేసి లేఅవుట్లను చేసి ఇష్టానుసారంగా అమ్ముకున్నారన్నారు. గతంలో ఈ విషయంపై స్థానిక ఎమ్మార్వో ను ఆశ్రయించడం జరిగిందన్నారు. ఎమ్మార్వో వీరికి అనుకూలంగా ఆర్డర్ ఇచ్చారన్నారు. భూమిని సర్వే చేసి ఫెన్సింగ్ చేయించడానికి ప్రయత్నం చేస్తే అక్రమార్కులు ఫెన్సింగ్ వేయనివ్వకుండా అడ్డుకున్నారన్నారు. బాధితులందరూ 2008 లో కోర్టునాశ్రయించగా భూమి ఎలా ఉందో అలాగే ఉండాలని, దీనిలో ఎటువంటి నిర్మాణాలు జరపరాదని స్టేటస్కో ఆర్డరు ఇవ్వడం జరిగిందన్నారు. అక్రమార్కులు కోర్ట్ ఆర్డర్లని ధిక్కరించి నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. కిందిస్థాయి అధికారులు అక్రమార్కులతో చేయి కలిపి ఈ భూమిలో ఎటువంటి నిర్మాణాలు చేపడతలేరని మున్సిపల్ కమిషనర్ కు తప్పుడు సమాచారం అందించారన్నారు. గాయత్రి నగర్ లో...గాయత్రీ నగర్ లోనూ ఆలయం పేరుతో స్టేటస్కో ఉత్తర్వులు ఉన్న చోట నిర్మాణం జరుపుతున్నారు.రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన బోర్డును తొలగించి,పంచాయతీ నిర్మించిన ప్రహరీ గోడ కూల్చి వేసిన చలనం లేని, మున్సిపల్ రెవెన్యూ అధికారులు.

## దోమల నివారణకు ఫాగింగ్‌ను ప్రారంభించిన కార్పొరేటర్




**రాజేంద్రనగర్ జూన్ 7(నిఘా న్యూస్)**
దోమల నిర్మూలనకై వన్-డే-వన్,డివిజన్ ఫాగింగ్ కార్యక్రమాన్ని, ఉన్నతాధికారుల ఆదేశానుసారం చేపట్టడం జరుగుతుందని రాజేంద్రనగర్ సర్కిల్,ఫాగింగ్ సూపర్వైజర్ వినోద్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా మైలార్దేవపల్లి డివిజన్ పరిధిలో, ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ మైలార్దేవపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, ఈ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ లో దోమల బేడదనుండి ప్రజలకు విముక్తి కలిగించేందుకు వన్-డే-వన్, డివిజన్,ఫాగింగ్ కార్యక్రమాన్ని చేపట్టడం సంతోషదాయకమన్నారు.ఫాగింగ్ పటిష్టంగా చేపట్టాలని సర్కిల్ ఫాగింగ్ సుపర్వైజర్ వినోద్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో ఫాగింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుని కుటుంబానికి ఆర్థిక సాయం

### ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు వెంకట రామిరెడ్డి



**షాద్ నగర్ జూన్ 7(నిఘా న్యూస్)**
తెలంగాణ ఉద్యమకారుడైన సందనవెల్లి మల్లేష్ భార్య సువర్ణ ఆరోగ్య పరిస్థితి బాగా లేనందు వలన తోటి ఉద్యమ కారులందరు స్పందించి జమ చేసిన డబ్బులను బాధితుడికి అందజేశారు. శనివారం ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పి వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో పలువురు ఉద్యమకారులు బాధిత కుటుంబాన్ని కలిసి సహాయాన్ని అందజేశారు.షాద్ నగర్ ఉద్యమకారుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ఉద్యమకాలందరికి ధన్యవాదములనీ ఈ సందర్భంగా వెంకటరామిరెడ్డి తెలిపారు. మున్ముందు ఏ ఉద్యమకారునికి ఎలాంటి ఆపదొచ్చినా మేము అండగా ఉంటామని ముందుకు వచ్చి సహాయ సహకారాలు ఇచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుడైన సందనవెల్లి మల్లేష్ భార్య సువర్ణ ఆరోగ్య పరిస్థితి బాగాలేనందు వలన తోటి ఉద్యమకారులందరు స్పందించి జమ చేసిన డబ్బులను పి. వెంకట్రాంరెడ్డి, ఆర్ల యాదయ్య, ఏ. శ్రీనివాస్ రెడ్డి పి. ప్రభాకర్, దొడ్డి రవీందర్, జి. సుధాకర్ రవికుమార్ గౌడ్, అశోక్ రెడ్డి, శేఖర్, కే. మల్లేష్, ఉమ ప్రసాద్ కుడుముల మల్లేష్ ఆధ్వర్యంలో సందనవెల్లి మల్లేష్ కుటుంబానికి అందచేయడం జరిగిందనీ పేర్కొన్నారు.

## మృతుడి కుటుంబానికి నిత్యావసర సరుకులు

**ఆలేరు జూన్ 7 (నిఘా న్యూస్)**
ఆలేరు మండలం మండల కేంద్రంలోని గ్యాదపాక రాములు గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారికి 50 కేజీల బియ్యం ఇతర నిత్యావసర సరుకులను అందజేసిన కొల్లూరు అభివృద్ధి దాత టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కొల్లూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం శ్రీపాల్ రెడ్డి మాజీ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య అచ్చిన బిక్షం పాల్గొన్నారు.



## మహిళా ఎస్సై పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### బిజెపి నాయకురాలు ఎం. రాజేశ్వరి

**సికింద్రాబాద్ జూన్ 7 (నిఘా న్యూస్)**



ఖమ్మం జిల్లాలో కల్లూరు ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న హరితపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం హేయమైన చర్య అని ఇట్టి సంఘటనను ప్రతి ఒక్కరు ఖండించాలని బిజెపి రజక సెల్ రాష్ట్ర కన్వీనర్ మల్లేశ్వరపు రాజేశ్వరి డిమాండ్ చేశారు.మెట్టుగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజేశ్వరి మాట్లాడుతూ తాగిన మత్తులో హెూటల్ యాజమాన్యం మరియు సిబ్బందితో గొడవ పడుతున్న సమయంలో గొడవను ఆపడానికి అక్కడికి వెళ్లిన కల్లూరు మహిళా ఎస్సై హరితపై కొందరు కాంగ్రెస్ నాయకులు అధికార మదంతో దాడిచేసి బెదిరింపులకు దిగడం అసభ్యంగా కించపరిచే విదంగా మాట్లాడడం యావత్ తెలంగాణా మహిళా లోకానికి జరిగిన అవమానం అని అన్నారు. ఒక మహిళా అని చూడకుండా ప్రజల సమక్షంలో దాడికి పాల్పడిన నిందితులను పార్టీ నుండి సస్పెండ్ చేసి కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ పార్టీని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## అన్న ప్రసాద కార్యక్రమం



**అబ్దుల్లాపూర్ మెట్ జూన్ 7(నిఘా న్యూస్)**
అబ్దుల్లాపూర్ మెట్టు మండల పరిధి కవాడిపల్లి గ్రామంలోని శ్రీశ్రీ కోదండ రామచంద్ర సమి వారి ఆలయంలో శనివారం హయత్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన 1986-87 పదవ తరగతి బ్యాచ్ వాళ్లు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. అన్నదానం చేయించిన భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు , భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## మృతిని కుటుంబానికి ఆర్థిక సాయం



**ఉప్పల్ జూన్ 7(నిఘా న్యూస్)**
అనారోగ్యంతో మరణించిన ఉప్పల్ డివిజన్ వినాయక నగర్ కి చెందిన వడ్డేపల్లి కృష్ణ కుమారుడు వడ్డేపల్లి అఖిల్ కుటుంబానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ డివిజన్ సీనియర్ నాయకులు పిల్లి నాగరాజు 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన అఖిల్ మరణించడం బాధాకరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చిలుగూరి శ్రీకాంత్,లింగంపల్లి ప్రభాకర్, కుందనపల్లి రాజు, పెద్దుల కృష్ణ, మామిండ్ల రాజు, హరి, సుధాకర్, వడ్డేపల్లి నర్సింహా, గణేష్,లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ చీఫ్ మహేష్ కుమార్‌గౌడ్‌ను రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బద్రి యాదవ్, ఉప్పల్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జీ పరమేశ్వర్‌రెడ్డి కలిశారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్స రెడ్డి బూపతి రెడ్డి శనివారం మహేష్‌కుమార్‌ను వారి నివాసంలో కలిసిన వారిలో ఉన్నారు.
ఉప్పల్ జూన్ 7 (నిఘా న్యూస్)

# మహిళా ఎస్ఐతో... దురుసుగా ప్రవర్తించిన ఏడుగురి అరెస్ట్

ఖమ్మం జూన్ 7 (నిఘా న్యూస్)

ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు మండలంలో మహిళా ఎస్సై పై దాడికి ప్రయత్నించిన ఏడుగురు నిందితులను రిమాండ్ కు తరలించినట్లు సిపి సునీల్ దత్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ఉన్న కల్లూరు పోలీస్ స్టేషన్ మహిళా ఎస్సై హరిత తో దురుసుగా ప్రవర్తించిన ఏడుగురిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. తల్లాడ గ్రామానికి చెందిన రాయల రామారావుతో కలిసి మరి కొంతమంది యువకులు శుక్రవారం సాయంత్రం మద్యం మత్తులో కల్లూరు పట్టణం ఎన్నెస్పీ క్రాస్ రోడ్డులోని చౌదరి హోటల్ వద్దకు వచ్చి గొడవ చేస్తున్నారని హోటల్ యజమాని అయిన మాగంటి బోసుబాబు కల్లూరు పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేశారన్నారు. యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ క్రైమ్ నెంబరు 102/2025 అండర్ సెక్షన్ 329(4), 296(బి), 79, 189 (2) ఆర్/డబ్ల్యూ 190 బి ఎన్ ఎస్ కేసు నమోదు చేశారన్నారు. అ కేసు విచారణ నిమిత్తం ఘటన ప్రాంతానికి ఎస్సై వెళున్న విషయాన్ని తెలుసుకున్న రాయల రామారావు, తన అనుచరులతో మరల హోటల్ వద్దకు వచ్చి సాక్ష్యాలుగా ఉన్న హోటల్ సిబ్బందిని, యజమానిని తనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పినట్లయితే ఇబ్బందులకు గురి చేస్తానని హోటల్ నడవనివ్వనని హోటల్ ముందు కుర్చీ వేసుకుని కూర్చుని న్యూసెన్స్ చేస్తున్నాడనే సమాచారంతో ఎస్ ఐ తన పోలీస్ సిబ్బందితో హోటల్ వద్దకు వెళ్ళరన్నారు. ఎస్ ఐ ఎదురుగానే రాయల రామారావు(రాము)తో సహా అతని అనుచరులు మద్యం మత్తులో గొడవ చేస్తున్నారని విషయం తెలుసుకున్న వారిని అక్కడి నుంచి పంపించి కేసు విచారణ చేయాలనే ఉద్దేశ్యంతో ఎస్ ఐ వారిని పంపించే ప్రయత్నం చేస్తున్న క్రమంలో రాయల రామారావు(రాము), అతని అనుచరులు డ్యూటీలో ఉన్న మహిళా అధికారి విధులకు ఆటంకం పరుస్తూ దౌర్జన్యంగా దాడి చేసి బెదిరింపులకు దిగారని తెలిపారు. ఈ నేపథ్యంలో కల్లూరు ఎస్ ఐ ఫిర్యాదు మేరకు క్రైమ్.నెం-103/2025 యూ1ఎస్ 74, 189, 191 (2), 195, 132, 351(2) 2/2 190 బి ఎన్ ఎస్ 7 (1) మరో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మొత్తం పది మందిపై కేసు నమోదు కాగా ప్రధాన నిందితుడు రాయల రామారావుతో సహా మొత్తం ఏడుగురిని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. గతంలో రాయాల రామారావు పై తల్లాడ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయిందని తెలిపారు.



## కరీంనగర్‌లో ఘనంగా బక్రీద్ వేడుకలు

కరీంనగర్ జూన్ 7 (నిఘా న్యూస్)






కరీంనగర్ పట్టణంలోని బక్రీద్ వేడుకను ముస్లిం లు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. సప్తగిరి కాలనీలోని మానేరు కట్ట వద్ద ఉన్న ఈద్గాలో బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకున్నారు. ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా ఈద్గా ప్రెసిడెంట్ మహమ్మద్ ఇస్మాయిల్ మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా పండుగ ప్రాముఖ్యతను, విశిష్ట తను, ఖురాన్ చెప్పిన విషయాలను తోచా తప్పకుం డా ప్రతి ముస్లిం పాటిం చాలని శాంతియు తంగా జీవించాలని తెలిపారు. ఈద్గాకు రక్షణ కల్పించిన పోలీస్ వ్యవస్థకు, టూ టౌన్ సీఐ సృజన రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ యూసఫ్ జని, సెక్రటరీ మహమ్మద్ అబ్దుల్ సత్తార్, మహమ్మద్ యూసఫ్ మహమ్మదీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ స్థంబాన్ని ఢీ కొట్టిన కారు...

## - ఇద్దరు సాఫ్ట్ వేర్ ఉద్యోగుల మృతి



ఘట్ కేసర్ జూన్ 7 (నిఘా న్యూస్)



విద్యుత్ స్థంబాన్ని కారు ఢీకొట్టిన సంఘటనలో ఇద్దరు సాఫ్ట్ వేర్ ఉద్యోగులు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలు అయిన సంఘటన ఘట్ కేసర్ పోలీసు స్టేషన్ పరిధి ఎదులాబాద్ సమీపంలో శనివారం తెల్లవారు జామున జరిగింది. ఇన్ స్పెక్టర్ పరశురాం తెలిపిన వివరాలు. ఘట్ కేసర్ మున్సిపాలిటీ ఎదులాబాద్ గ్రామ సమీపంలో విద్యుత్ స్తంభాన్ని కారు ఢీకొట్టింది. దింతో అందులో ప్రయాణిస్తున్న ఇద్దరు సాఫ్ట్ వేర్ ఉద్యోగులు భార్గవ్, వర్షిత్ లు అక్కడికక్కడే మృతి చెందగా ప్రవీణ్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. హయత్ నగర్ మండలం కుంట్లూరుకు చెందిన బత్తుల భార్గవ్ యాదవ్(23), సైనిక్ పురి కి చెందిన చేతి వర్షిత్(22), ఓల్డ్ అల్వాల్ కి చెందిన ప్రవీణ్, వైజాగ్ కు చెందిన దినేష్ మరో 4గురు యాక్సెంచర్ కంపెనీకి చెందిన సాఫ్ట్ వేర్ ఉద్యోగులు. ఎదులాబాద్ సమీపంలోని విహారి ఫామ్ హౌస్ లో శుక్రవారం సాయంత్రం వీకెండ్ పార్టీ చేసుకున్నారు. అర్ధరాత్రి దాటిన తర్వాత క్రెటా కారు(టీఎస్ 08 హెచ్ఇ 5796)లో స్థానికంగా రోడ్లు, చెరువు వద్ద తిరిగి ఇంటికి వెళ్లుతుండగా ఎదులాబాద్ సమీపంలోని మాదారం చౌరస్తా వద్ద వేగంగా విద్యుత్ స్తంభాన్ని ఢీకొంది. దింతో కారు వెనుక డోర్ ఊడిపోయింది. కారులో ఉన్న భార్గవ్ యాదవ్, వర్షిత్ లు కిందపడగా తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. డ్రైవింగ్ చేస్తున్న ప్రవీణ్ కు తీవ్ర గాయాలు కాగా దినేష్ కు ఎలాంటి ప్రమాదం జరుగలేదు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పోలీసులు ప్రవీణ్ ను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. ఇద్దరి శవాలను పోస్ట్ మార్టం నిమిత్తం నగరం లోని గాంధీ దవాఖానకు తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## పాఠశాల భవనం కూలి విద్యార్థులకు గాయాలు



లోకేశ్వరం జూన్ 7 (నిఘా న్యూస్)

కుబీర్ మండలం అంతర్నీ గ్రామంలో స్కూల్ బిల్డింగ్ కూలి నలుగురు విద్యార్థులు గాయపడ్డారు. విద్యార్థులకు మంచి చికిత్స, వైద్య ఖర్చులను ప్రభుత్వం భరించాలని. ఎన్ హెచ్ ఆర్ సి తరపున బైంసా ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ కాశీనాథ్ కు శనివారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నపిల్లల వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరించాలని ప్రభుత్వ నిర్లక్ష్యంతో జరిగింది కావున ఎన్ని సార్లు విన్నవించిన పట్టించుకోక పోవడంతో ఇంత ఇంత ఘోరం జరిగిందని తక్షణమే ప్రభుత్వం స్పందించి మెరుగైన వైద్యం అందించి పిల్లలకు న్యాయం చేయాలని అన్నారు. ఎన్ హెచ్ ఆర్ సి కన్వీనర్ సరస్వతి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి హామీలు ఉత్త మాటలేనా..!

### గతంలో శివయ్య దేవాలయ అభివృద్ధికి రెండు కోట్లు

### కేటాయిస్తానన్న రేవంత్

వలిగొండ జూన్ 7(నిఘా న్యూస్)



యాదాద్రి భువనగిరి జిల్లా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలేరు అసెంబ్లీ నియోజవర్గంలో నిర్వహించిన బహిరంగ సభలో ప్రతిపక్ష భారతీయ జనతా పార్టీ అభివృద్ధి నీ అడ్డుకుంటుందని, తెలంగాణ ప్రభుత్వానికి సహకారం అందిస్తలేదని, తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటే ఓర్వ లేక పోతున్నారని అనేక విమర్శలు నరేంద్ర మోడీ మీద చేయడం జరిగింది. విమర్శలకు నిరసనగా భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ అధ్యక్షులు బోల్ల సుదర్శన్ ఆధ్వర్యంలో మండలంలోని సంగెం గ్రామంలో గల మూసీ నది ఒడ్డున ఉన్న భీమ లింగేశ్వర స్వామి ప్రాంగణంలో ముఖ్యమంత్రి చేసిన విమర్శలకు నిరసన గా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గతంలో ముఖ్యమంత్రి సంగెం గ్రామాన్ని సందర్శించి , ఇక్కడున్న శివయ్య దేవాలయం అభివృద్ధి కోసం రెండు కోట్ల రూపాయలు ప్రకటించడం జరిగింది. మూసి ప్రక్షాళన చేస్తానని ఇక్కడ మూసి నీరు సాగు, తాగు నీరు వినియోగించుకునే విధంగా శుద్ధి చేస్తానని ప్రకటించడం జరిగింది. అని ఏది కూడా ఆచరణలో పెట్టడం లేదు. ఇచ్చిన ఎన్నికల హామీల నెరవేర్చలేని స్థితిలో ఈ రేవంత్ ప్రభుత్వం ఉంది. హామీలను దాటవేయడం కోసం కేంద్ర ప్రభుత్వం మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని నాయకులు విమర్శించడం జరిగింది. ఈ ప్రభుత్వ నడవడం కోసం కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులే అని ఇప్పటికైనా ముఖ్యమంత్రి జ్ఞానోదయం కలగాలని బీమాలింగేశ్వరుని వేడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ఏల చంద్రశేఖర్, జిల్లా నాయకులు కొప్పుల యాదిరెడ్డి, కందుల తానేష, మాజీ మండలాధ్యక్షుడు నాగవెల్లి సుధాకర్ గౌడ్, వలిగొండ మండల బిజెపి నాయకులు లోడే లింగస్వామి గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎలిమినేటి వెంకటేశం, మందుల నాగరాజు, ఎదురుగట్ల వెంకటేశం, మందడి రంజిత్ రెడ్డి, బుంగమట్ల మహేష్, కొత్త రామచంద్రం, పబ్బు రమేష్, చెరక దానయ్య, గంగపురం శ్రీనివాస్, నరేష్, ఇస్తారి, ఏరువా కృష్ణ, ఆవుల శీను, అంబటి సైదుల్ రెడ్డి, విష్ణు చారి, మహిళకార్యకర్తలు, ఇతర గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు : అఫ్జల్ ఖాన్



శామీర్ పేట జూన్ 7 (నిఘా న్యూస్)

బక్రీద్ పండుగ సందర్భంగా శామీర్ పేట్ ఈద్గాలో ముస్లిం సోదరులు ప్రార్థనలు నిర్వహించారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారని అఫ్జల్ ఖాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యమ కారులు కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్ మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని అన్నారు. దైవ ఆజ్ఞ తో ఇబ్రాహీం అలైహిస్సలాం తన కుమారుడు ఇస్మాయిల్ అలైహిస్సలాంను బలి ఇవ్వడానికి సిద్దంగా ఉన్న తరుణంలో దైవ మహిమ తో ఇబ్రాహీం అలైహిస్సలాం స్థానం లో ఒక దుంబ (గొర్రె) ప్రత్యక్ష మై బలి కావటం జరుగుతుందని, దాని మూలంగా ఆనవాయితీ గా బక్రీద్ పండుగను జరుపుకుంటారని అఫ్జల్ ఖాన్ తెలిపారు. ప్రార్థనల్లో అఫ్జల్ ఖాన్ తో పాటు హాజ్ కమిటీ మెంబర్ మహ్మద్ ముజీబుద్దీన్, మహ్మద్ యూసుఫ్, మతీన్, నజం, చాంద్ పాషా, మహబ్బూబ్ జానీ, షఫీయోద్దిన్, మహ్మద్ ఇర్ఫాన్, ఇమ్తియాజ్ అహ్మద్, సమీయోద్దీన్, అరాఫత్, మహ్మద్ నిసార్ అహ్మద్ ఖాన్, మహ్మద్ ఇస్మాయిల్ ఖాన్, అజ్మత్, షేక్ సాజిద్, ఉబేద్, మహ్మద్ ఇలియాస్, బాబా, ఆజం, షోయబ్, అక్రం, నసీర్ ఖాన్, ఖదీర్, సలీం, అక్బర్ పాల్గొన్నారు .

# రాందేవ్ రావ్ ఆసుపత్రికి హరిత పురస్కారం

### రాందేవ్ రావ్ ఆసుపత్రి సీఈఓ డా. ఎన్. యోబు

కూకట్ పల్లి జూన్ 7 (నిఘా న్యూస్)



ప్రకృతిని రక్షించే దిశగా అంకిత భావంతో చేసిన కృషికి గుర్తింపుగా సంస్థ రాందేవ్ రావ్ ఆసుపత్రికి ఈ సంవత్సరం యశోద హాస్పిటల్, హెల్ప్ ఆర్గనైజషన్ సంయుక్తంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆసుపత్రికి హరిత పురస్కారం లభించడం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ పురస్కారం పచ్చదనం పరిరక్షణ గురించే కాకుండా సేఫ్ బయో మెడికల్ వాడకం, ఎస్పీఎపీ సోలార్ వాడకం గురించి కూడా పరిణలోకి తీసుకొని ఇవ్వడం జరిగిందన్నారు. పర్యావరణ పరిరక్షణ, మొక్కల నాట్లు, ఆకుపచ్చ పరిసరాల ఏర్పాటులో సంస్థ చేసిన నిరంతర శ్రమకు ఈ పురస్కారం ఒక ప్రేరణగా నిలుస్తుందని మాకు లభించిన గౌరవం లభించినందుకు అందరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయానికి తోడ్పడిన ప్రతి ఒక్కరికీ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తులో కూడా మరింత ఉత్సాహంగా పర్యావరణ హిత కార్యకలాపాలు కొనసాగిస్తామని, రాందేవ్ ఆసుపత్రి సీఈఓ డా. ఎన్. యోబు, డా.స్వాతి రెడ్డి తెలిపారు.

## గోవధను అడ్డుకున్న హిందూ ఐక్యవేదిక నాయకులు





ఇల్లందు జూన్ 7 (నిఘా న్యూస్)

ఇల్లందు స్థానిక స్టేషన్ బస్తిలోని పెంకు ఫ్యాక్టరీ ప్రాంతం నుండి సుమారు యాబై గోవులను తరలిస్తున్న క్రమంలో హిందూ ఐక్యవేదిక నాయకులకు అర్ధరాత్రి సమాచారం అందటంతో, ఐక్యవేదిక నాయకులు అక్కడికి వెళ్లి చూసి నిర్ధారించుకుని. ఇల్లందు సిఐ బత్తుల సత్యనారాయణ కు సమాచారం అందించగా వెంటనే సిబ్బందితో ఆ ప్రాంతానికి చేరుకున్న సీఐ అట్టి గోవులను తరలించడానికి సిద్ధంగా ఉన్న లారీని పట్టుకొని కేసు నమోదు చేసి. ఆ గోవులను పాల్వంచ గోశాలకు తరలించడం జరిగిందని తెలిపారు. హిందూ ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ, హిందువులు దైవంగా భావించే గోవులను వధించడం చాలా హేయమైన చర్య అని. గోవధకు గోవులను తరలించకుండా గట్టి నిఘా ఏర్పాటు చేసి గోవులను రక్షించాలని కోరారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీ నామ



ఖమ్మం జూన్ 7(నిఘా న్యూస్) ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు గ్రామానికి చెందిన మల్లీడి నిర్మల కుమారుడు సాయి రాహుల్ వివాహం, నేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామానికి చెందిన కొండ్రు కోమలి కుమార్తె సాయి నవ్యశ్రీ తో శుక్రవారం ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్ళు సుఖసంతోషాలతో నిండి ఉండాలని ఆకాంక్షించారు. వధూవరుల కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా ముచ్చటించిన నామ వారి సోదరులు నామ సీతయ్య, నామ కృష్ణయ్య , సోదరి తులసమ్మ, అడ్వకేట్ పోట్ల మాధవరావు ల తో కలసి వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కనకమేడల సత్యనారాయణ, మోరంపూడి ప్రసాద్ రావు, కోలేటి నవీన్, మాలంపాటి మధు, నామ సాయిరాం, వాకదాని కోటేశ్వరరావు, రేగళ్ల కృష్ణప్రసాద్, జీఎన్ఆర్ తదితరులు పాల్గొన్నారు.

# నాసిరకం ఇసుక అమ్మిన వారి తాట తీయండి

### అక్రమ ఇసుక తయారీ దారులపై జిల్లా కలెక్టర్ పంజా
### ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తే చర్యలు తప్పవు
### టీజీఎండీసీ లిమిటెడ్ ద్వార ఇసుక కొనుగోలు చేయాలి
### జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశం

సంగారెడ్డి మే 7(నిఘా న్యూస్)



రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రజలసంక్షేమం దృష్టి సరించి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పేర్కొన్నారు. కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రభుత్వ పనులకు ఇసుక వినియోగంపై వివిధ ఇంజనీరింగ్ శాఖలకు చెందిన అదికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారము అన్ని శాఖలకు చెందిన వివిధ ప్రభుత్వ నిర్మాణ పనులకు ఇసుకను తప్పనిసరిగా ఎం/ఎస్ టీ జీ ఎం డి సి లిమిటెడ్ ద్వారా అందేలా చర్యలు చేపట్టాలని సబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అవసరమైన ఇసుకను ఆన్లైన్ ద్వారా బల్క్ ఆర్డర్ బుకింగ్ చేసుకోవాల్సిందిగా ఆదేశించారు. కంది మండలం ఈశ్వరపురం (ఇస్మాల్ ఖాన్ పేట్) నక్క వాగు పరి సారా ప్రాంతంలో అక్రమ ఇసుక రవాణ నియంత్రణకై కఠిన చర్యలు తీసుకోవలిసిందిగా రెవెన్యు, మైనింగ్, పోలీస్, రవాణ శాఖ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా నక్కవాగు పరిసర ప్రాంతాలలో కృత్రిమ ఇసుక తయారీ రవాణాను నిరోధించుటకు కఠిన చర్యలు తీసుకోవలిసిందిగా సంబదిత శాఖల వారిని జిల్లా కలక్టరు ఆదేశించారు. ప్రభుత్వ పనులకు సంబంధించి మైన్స్ శాఖ వారు రూపొందించిన పర్మిట్ విదానాన్ని వినియోగిన్చుకోవల్సిందిగా సంబంధత ఇంజనీరింగ్ శాఖల అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్లకు అవసరమైన ఇసుక కొరత లేకుండా చూడాలని సంబంధిత ఆర్డీవోలను కలక్టర్ ఆదేశించారు. జిల్లా యందు ఇసుక రీచులు లేనందున టీజీఎండీసీ ద్వారా అవసరమైన చోట్ల స్యాండ్ బజార్ లను ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకోవలిసిందిగా టీజీఎండీసీ అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో మాదురి, అదనపు కలక్టర్ రెవన్యూ, ఆర్ డి ఓ జహీరాబాద్, సంగారెడ్డి నారాయణఖేడ్ డి ఎస్పీ పటంచెరు, సంగారెడ్డి, నారాయణకేడ్ అరుణ ఆర్ టీ ఓ కంది, డి డి గ్రౌండ్ వాటర్, ఏడి మైన్స్ వివిధ శాఖలకు చెందిన ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com